ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ మిస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 08TH MARCH 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 335 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 08 మార్చి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 335 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రాష్ట్రపతినే అవమానిస్తారా ?

- ఇది సిగ్గుచేటైన విసయంగా పరిగణిస్తున్నాం
- ముర్ముకు బెంగాల్‌లో అవమానంపై మమతపై మోడీ ఆగ్రహం



➢ 2వ పేజిలో..



## శాంతియుత వాతావరణమే శ్రీరామరక్ష

- లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత
- 130 మంది మావోయిస్టులు లొంగుబాటు
- గణపతి కూడా లొంగి పోవాలన్న సిఎం రేవంత్
- ఆయుధాలను అప్పగించిన మావోలు
- లొంగిన వారికి హోదాను బట్టి నగదు ప్రోత్సాహకం

**హైదరాబాద్, మార్చి 7 (అక్షరం న్యూస్):** శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ,

➢ మిగతా 2వ పేజిలో..

# మహిళల రక్షణ సమాజం బాధ్యత

- వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం
- ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు
- మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి
- స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సిఎం రేవంత్





**హైదరాబాద్, మార్చి 7 (అక్షరం న్యూస్) :** మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిం దని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియం లో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు

➢ మిగతా 2వ పేజిలో..

## ట్రంప్ తదితరుల హత్యకు ప్లాన్



- ఇరాన్ ప్రోద్బలంతో రంగంలోకి ఆసిఫ్ మర్చంట్
- పాకిస్థానీని దోషిగా తేల్చిన స్థానిక కోర్టు

**న్యూయార్క్, మార్చి 7((అక్షరం న్యూస్)** డోనాల్ట్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ప్లాన్ చేసిన కేసులో పాకిస్థానీ వ్యక్తిని అమెరికా న్యాయ శాఖ శుక్రవారం దోషిగా తేల్చింది. ఇరాన్ ఆదేశాల ప్రకారం అతను అమెరికా రాజకీయ వేత్తలను హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు అమెరికా న్యాయశాఖ ఆరోపించింది. నిందిత వ్యక్తిని ఆసిఫ్ మెర్చంట్‌గా గుర్తించారు. 2020లో ఇరాన్ మిలిటరీ నేత ఖాసిమ్ సొలేమని హత్యకు ట్రంప్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో పాటు కొందరు అమెరికా నేతలను హత్య చేయాలని ఆసిఫ్ మెర్చంట్ ప్లాన్ చేశారు. దీని కోసం అమెరికాలో కొందర్ని రిక్రూట్ చేసేందుకు అతను ప్లాన్ చేశాడు. ఆసిఫ్ టార్గెట్‌లో ట్రంప్‌తో పాటు జో బైడెన్, నిక్కీ హేలీ కూడా ఉన్నారు. ఇరాన్ అధికారుల ఆదేశాల ప్రకారం అమెరికా నేతల హత్య కోసం ఆసిఫ్ రిక్రూట్మెంట్‌కు పాల్పడ్డాడని, దీన్ని ఉగ్రవాద చర్యగా భావిస్తున్నామని అమెరికా న్యాయశాఖ పేర్కొన్నది. న్యూయార్క్ సిటీ కోర్టు ఈ కేసుపై గత వారం

# నేడు భారత్-కివీస్ తుది పోరు

### విశ్వవిజేత ఎవరో తేల్చుకునే సమయం



టీ20 ప్రపంచకప్ 2026 తుది అంకానికి చేరుకుంది. కోట్లాది మంది క్రికెట్ ప్రేమికుల నిరీక్షణకు తెరదించుతూ.. నేడు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్-న్యూజిలాండ్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఈ రెండు జట్లు ఫైనల్లో తలపడటం ఇదే తొలిసారి. ఇప్పటివరకు ఐసీసీ ఈవెంట్లలోని వన్డే, టెస్ట్ ఫార్మాట్లలో మూడుసార్లు ఫైనల్లో తలపడగా.. కివీస్ రెండు సార్లు, భారత్ ఒకసారి గెలిచాయి. ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లో విశ్వవిజేత ఎవరో తేల్చుకునే సమయం ఆసన్నమైంది. గ్రూప్ దశలో అజేయంగా నిలిచిన టీమిండియా సూపర్ 8కు చేరుకుంది. అయితే సూపర్ 8లో తొలి మ్యాచ్‌లో సౌతాఫ్రికా చేతిలో ఘోరంగా ఓడింది. అనంతరం పుంజుకొని సెమీస్ చేరింది. ఇక ఉత్కంఠ భరితంగా సాగిన సెమీఫైనల్ పోరులో ఇంగ్లండ్‌ను ఓడించి ఫైనల్ చేరింది. ఇక కివీస్ విషయానికి వస్తే గ్రూప్ దశలో సౌతాఫ్రికా చేతిలో ఓడి.. సెమీస్‌లో అదే జట్టుపై ప్రతీకారం తీర్చుకొని ఫైనల్ చేరింది. టి20 ప్రపంచకప్‌లలో ఫైనల్ చేరడం టీమిండియాకు ఇది నాలుగో సారి. 2007, 2014, 2024లలో ఫైనల్ చేరింది. ఇందులో రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. 2014లో శ్రీలంక చేతిలో ఫైనల్లో ఓడింది. ఇక ఫైనల్ చేరడం న్యూజిలాండ్‌కు ఇది రెండోసారి. 2021లో ఫైనల్ చేరినా రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్లో టీమిండియా గెలవాలంటే

## పోలీసులతో టచ్‌లో మావో అగ్రనేత గణపతి ?

**లొంగిపోవాలని ఇప్పటికే సిఎం, డిజిపిల వినతి**

**హైదరాబాద్, మార్చి 7((అక్షరం న్యూస్):** మావోయిస్టు అగ్రనేత గణపతి తెలంగాణ పోలీసుల టచ్‌లోకి వచ్చాడని సమాచారం. నిజానికి శనివారం లొంగిపోతాడని ప్రచారం జరిగింది. కానీ అలా జరగలేదు. అయితే వారం, పది రోజుల్లో గణపతి లొంగిపోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోలీస్ బృందం నేపాల్, ఫిలిప్పీన్స్ వెళ్లనుంది. గణపతి పోలీసుల ముందు లొంగిపోతే రక్షణ కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయి ంది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు

➢ మిగతా 2వ పేజిలో..



## మాటల్లోనే కాంగ్రెస్ పాలన..!

- వాగ్దానాలే తప్ప పనులు లేవు..?
- గౌరవెల్లి ప్రాజెక్టు నీరు ఎందుకు ఇవ్వడం లేదు?
- పక్షపాతం మానుకుని అభివృద్ధి చేయాలి
- మంత్రి పనితీరుపై మాజీ ఎమ్మెల్యే ప్రశ్నలు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన సతీష్ కుమార్

➢ 12వ పేజిలో..

## రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

- మూడు పంటలకని చెప్పి ఒక్టి కూడా ఇవ్వరా
- కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు



**కరీంనగర్, మార్చి 7((అక్షరం న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయాంలో మూడు పంటలకు రైతుబంధు ఎగొట్టారని ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం గోపాలరావుపల్లిలో హరీశ్‌రావు పర్యటించారు. గోపాలరావుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు లేక

➢ మిగతా 2వ పేజిలో..

## గవర్నర్‌జిష్ణుదేవ్ వర్మతో భట్టి భేటీ



**హైదరాబాద్, మార్చి 7 ((అక్షరం న్యూస్)** మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీ పై వెళుతున్న జిష్ణు దేవ్ వర్మని లోక్ భవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన తో పలు అంశాలను పంచుకున్నారు. అలాగే ఇంతకాలం తెలంగాణ గవర్నర్గా ఇక్కడి అభివృద్ధిలో భాగమైనందుకు అభినందించారు. ఇటీవలి మార్పుల్లో జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా వెళుతున్నారు. తెలంగాణకు శుక్లా రానున్నారు.

# శాంతియుత వాతావరణమే శ్రీరామరక్ష

➢ మొదటి పేజీ తరువాయి

ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'. 'ఉన్నత స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి కూడా లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు.

**ఆయుధాలను అప్పగించిన మావోలు**

తెలంగాణలో మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు తెలంగాణ పోలీసులు ముందు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టుల నుంచి పోలీసులు ఇప్పటి వరకు 266 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి 7 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. 124 తుపాకులు, 5205 తూటాలతో సహా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి పోయారు. మావోయిస్టులు సరెండర్ చేసిన ఆయుధాలలో రైఫిళ్లు ఇతర తుపాకులు ఉన్నాయి. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గనేమెన్లు కూడా ఉన్నారు. ఇక, లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి ఇస్తోంది.తెలంగాణ ప్రభుత్వం జనజీవన స్రవంతిలో కలిసిపోయిన డివిజనల్ కమిటీ సభ్యులకు ఐదు లక్షల రూపాయలు, ఏరియా కమిటీ సభ్యులకు నాలుగు లక్షల రూపాయలు, పార్టీ సభ్యులకు లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రకటించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం ఆయుధాలతో సహా జనజీవన స్రవంతిలో కలుస్తున్న క్యాడర్లకు అదనంగా ప్రోత్సాహకాలు అందనున్నాయి.

## నేడు భారత్-కివీస్ తుది పోరు

➢ మొదటి పేజీ తరువాయి

ఫామ్‌లో ఉన్న సంజూ సామ్సన్ మరోసారి చెలరేగాల్సి ఉంది. గత రెండు మ్యాచ్‌ల్లోనూ అతడు చాలా గొప్పగా ఆడాడు. వెస్టిండీస్‌పై ఒంటి చేత్తో టీమిండియాను గెలిపించాడు. ఇక ఇంగ్లండ్ పై కూడా రాణించాడు. ప్రస్తుతం అతడు టీమిండియా వృష కర్మలా కనిపిస్తున్నాడు.వృష కర్మ అంటే తన ధర్మాన్ని పాటించేవాడు. లేదా కార్యసాధకుడు. ఇక్కడ సంజూ సామ్సన్ ధర్మం బ్యాట్‌తో పరుగులు సాధించడం. టీమిండియాకు భారీ స్కోరును అందించడం. ఇక వికెట్ కీపర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించడం. సూపర్ ఫామ్‌లో ఉన్న సంజూ సామ్సన్ ఫైనల్లో 10 ఓవర్ల పాటు క్రీజులో ఉన్నా చాలు.. టీమిండియాకు శుభారంభం లభించడం ఖాయం.ఇక ఫైనల్లో అభిషేక్ శర్మకు ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు ఉంటుందో లేదో చెప్పలేని పరిస్థితి. అతడిని తప్పించి రింకూ సింగ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇషాన్ కిషన్‌ను ఓపెనర్‌గా పంపాలని వారు సూచిస్తున్నారు. అభిషేక్ శర్మ ఈ టోర్నీలో ఆడిన 7 మ్యాచ్‌ల్లో కేవలం 89 పరుగులు మాత్రమే చేశాడు. స్ట్రయిక్ రేట్ కూడా దారుణంగా ఉంది. ఇటువంటి సమయంలో అతడిని పక్కన పెట్టి రింకూ సింగ్‌కు అవకాశం ఇవ్వడం మంచిదే.ఇక భారత బౌలింగ్ కూడా కాస్త కలవర పెడుతుంది. బుమ్రా మినహా మిగిలిన బౌలర్లు లయలో లేరు. ఆశలు పెట్టుకున్న వరుణ్ చక్రవర్తి గత రెండు మ్యాచ్‌ల్లోనూ విఫలం అయ్యాడు. అర్ష్ దీప్ సింగ్ తేలిపోతున్నాడు. హార్దిక్ పాండ్యా కూడా టచ్‌లో లేడు. అక్షర్ పటేల్ ఫర్వాలేదనిపిస్తున్నాడు. బుమ్రా మాత్రమే రాణిస్తున్నాడు. ఫైనల్లో వరుణ్ చక్రవర్తి, అర్ష్ దీప్ సింగ్ రాణిస్తే టీమిండియా విజయం ఖాయం. భారత్ తరహాలోనే న్యూజిలాండ్ కూడా పడుతూ లేస్తూ ఫైనల్ చేరింది. కానీ సౌతాఫ్రికాతో సెమీఫైనల్లో ఆ జట్టు సాధికారిక ప్రదర్శనతో ఫైనల్లో అడుగుపెట్టింది. మరోవైపు భారత్ మాత్రం సెమీస్‌లో ఇంగ్లండ్‌పై గట్టెక్కినా.. తమ బౌలింగ్ బలహీనతలను బయట పెట్టుకుంది. ఇప్పటి వరకు కూడా భారత్ సాధికారిక ప్రదర్శన చేయలేదు. అంతేకాకుండా భారత్‌కు ఏ మాత్రం అచ్చిరాని అహ్మదాబాద్ మైదానంలో ఈ ఫైనల్ జరుగుతుండటం అభిమానులకు ఆందోళన కలిగిస్తోంది. ఇన్నాళ్లు ఆడింది ఒక ఎత్తు అయితే.. ఫైనల్ గెలవడం మరో ఎత్తు. కాబట్టి ఈ టోర్నీలో భారత్ విజేతగా నిలవాలంటే తమ ఆటతో పాటు వ్యూహాలను కూడా మార్చక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా సూపర్-8 దశ నుంచి తేలిపోతున్న వరుణ్ చక్రవర్తిని పక్కన పెట్టాలనే డిమాండ్ వినిస్తోంది. బ్యాటర్లు అటాక్ చేయడంతో ఆత్మవిశ్వాసం కోల్పోతున్న వరుణ్ చక్రవర్తి.. లైన్ అండ్ లెంగ్త్ మిస్సవుతూ ధారళంగా పరుగులిస్తున్నాడు. ఇంగ్లండ్‌తో సెమీస్‌లో అతను 4 ఓవర్లలో 64 పరుగులిచ్చుకున్నాడు. అతని కెరీర్‌లోనే ఇది అత్యంత చెత్త రికార్డ్.ఈ క్రమంలోనే వరుణ్ చక్రవర్తి స్థానంలో కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తే ఎలా ఉంటుందనే చర్చ జరుగుతోంది. మరీ టీమ్‌మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందో చూడాలి. విన్నింగ్ కాంబినేషన్‌ను మార్చేందుకు గంభీర్ పెద్దగా ఇష్టపడకపోవచ్చు. కానీ వరుణ్ ఫామ్ చూస్తే పక్కన పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ టోర్నీలో పాకిస్థాన్‌తో మాత్రమే ఆడిన కుల్దీప్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. మరి టీమ్ మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందో చూడాలి. ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. తన ఆఫ్ స్పిన్ బలహీనతను అధిగమించలేకపోతున్నాడు. ఈ టోర్నీలో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన అభిషేక్ శర్మ.. జింబాబ్వేతో హాఫ్ సెంచరీ బాది టచ్‌లోకి వచ్చినట్లు కనిపించాడు. కానీ తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో అదే చెత్త ప్రదర్శన కనబర్చాడు. దాంతో అతన్ని పక్కనపెట్టి రింకూ సింగ్‌ను తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. కానీ మాజీ క్రికెటర్లు, టీమ్‌మేనేజ్‌మెంట్ మాత్రం అభిషేక్ శర్మకు అండగా నిలుస్తోంది. కనీసం వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికైనా ఫైనల్లో అభిషేక్ శర్మ చెలరేగాలి. అతను స్వేచ్ఛగా ఆడితే మ్యాచ్ వన్‌సైడ్ అవుతుంది. అది ఫైనల్ కావాలని టీమ్‌మేనేజ్‌మెంట్ కోరుకుంటుంది. కాబట్టి రింకూ సింగ్‌కు మరోసారి నిరాశే ఎదురవ్వనుంది.మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. ఓపెనర్‌గా సంజూ సూపర్ ఫామ్‌లో ఉండగా.. ఇషాన్ కూడా టచ్‌లోకి వచ్చాడు. కెప్టెన్ సూర్యనే భారీ ఇన్నింగ్స్ బాకీ ఉన్నాడు. తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా సూపర్ ఫామ్‌లో ఉన్నారు. టాప్ -6 బ్యాటర్లు ఏ ముగ్గురు చెలరేగినా భారత్ భారీ స్కోర్ చేస్తోంది. అక్షర్ పటేల్ వరకు బ్యాటింగ్ డెప్త్ ఉండటం కలిసొచ్చే అంశం.పేసర్లలో జస్‌ప్రీత్ బుమ్రా అదరగొడుతుండగా.. హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్ సింగ్ కట్టడిగా బౌలింగ్ చేయాల్సి ఉంది. శివమ్ దూబే బౌలింగ్‌ను నమ్మలేని పరిస్థితి నెలకొంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో సత్తా చాటితేనే టీమిండియా విజేతగా నిలుస్తుంది. లేదంటే నోటికాడికి వచ్చిన ముద్ద చేజారినట్లు కప్ కోల్పోతుంది.ఈ మ్యాచ్‌ను భారత్‌లో టీవీలో చూడాలనుకునే వారు స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానల్స్‌లో వీక్షించవచ్చు. అయితే, దీని కోసం మీరు సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇక డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో చూడాలనుకునే వారికి జియోహాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది. ఇక్కడ కూడా సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ అవసరం కావచ్చు. మీరు పైసా ఖర్చు లేకుండా ఈ ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడాలనుకుంటే.. డీడీ స్పోర్ట్స్ ఛానల్ మీకు అందుబాటులో ఉంది. అయితే, ఇది కేవలం డీడీ ఫ్రీ డిష్ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుంది. ప్రైవేట్ కేబుల్ లేదా డిటిహెచ్ కనెక్షన్‌లలో డీడీ స్పోర్ట్స్ మ్యాచ్‌ను ప్రసారం చేయదు. కాబట్టి ఫ్రీ డిష్ ఉన్నవారు ఎంచక్కా ఇంట్లోనే కూర్చుని ఉచితంగా ఫైనల్ మజాను ఆస్వాదించవచ్చు.టీమిండియాలో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా వంటి విధ్వంసకర ఆటగాళ్లు ఉన్నారు. అటు కివీస్ జట్టులో మిచెల్ శాంట్నర్ నాయకత్వంలో ఫిన్ అలెన్, డారిల్ మిచెల్, రచిన్ రవీంద్ర వంటి ప్రమాదకర ఆటగాళ్లు భారత్‌ను అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.

## గూగుల్ సిఇవో పిచాయ్‌కు భారీ జీతం

- **కంపెనీ లాభాల దృష్ట్యా జీతం 692 మిలియన్ డాలర్లకు పెంపు**

**న్యూయార్క్,** గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ నాయకత్వంలో అల్ఫాబెట్ మార్కెట్ విలువ పైపైకి దూసుకెళుతోంది. కంపెనీ భారీ మొత్తంలో లాభాలు గడిస్తోంది. గతంలో 535 బిలియన్ డాలర్లు ఉన్న మార్కెట్ విలువ ఇప్పుడు 3.6 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ నేపథ్యంలో కంపెనీ ఉన్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్న సుందర్ పిచాయ్‌కి అల్ఫాబెట్ శుభవార్త చెప్పింది. తాజాగా, భారీ మొత్తంలో ప్యాకేజీని ప్రకటించింది. ది ఫైనాన్షియల్ టైమ్స్ శనివారం తెలిపిన వివరాల మేరకు.. పిచాయ్ ప్యాకేజీని రానున్న మూడేళ్లలో 692 మిలియన్ డాలర్లకు పెంచుతూ అల్ఫాబెట్ కీలక నిర్ణయం తీసుకుంది. మన ఇండియన్ కరెన్సీలో దాని విలువ 6,361 కోట్ల రూపాయలు. 692 మిలియన్ డాలర్లలో పిచాయ్ జీతం కేవలం 2 మిలియన్ డాలర్లు మాత్రమే. మిగిలినదంతా పనితీరు ఆధారిత స్టాక్స్ , పరిమిత స్టాక్స్ రూపంలో ఉండనుంది. పిచాయ్‌కి ఇచ్చే పనితీరు ఆధారిత స్టాక్స్ విలువ 126 మిలియన్ డాలర్లుగా ఉంది. పరిమిత స్టాక్స్ ద్వారా పిచాయ్ 84 మిలియన్ డాలర్లు అందుకోనున్నారు. అల్ఫాబెట్ అనుబంధ సంస్థలు వ్యోమోలో 130 మిలియన్ డాలర్ల విలువైన షేర్స్.. వింగ్ ఏవియేషన్‌లో 45 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను యజమాన్యం కేటాయించింది. పిచాయ్ నాయకత్వం మీద ఉన్న నమ్మకంతోటే ప్యాకేజీ భారీగా పెంచినట్లు అల్ఫాబెట్ బోర్డ్ పేర్కొంది. కాగా, 53 ఏళ్ల సుందర్ పిచాయ్ 2004లో అల్ఫాబెట్‌లో ఉద్యోగంలో చేరారు. క్రోమ్‌ను అభివృద్ధి చేయటంలో కీలక పాత్ర పోషించారు. అంచెలంచెలుగా ఎదిగి గూగుల్ సీఈఓ స్థానానికి చేరుకున్నారు.

## ఖమేనీ నలుగురు కుమారులు క్షేమం

- **ఆన్‌లైన్‌లో ఫోటోలు విడుదల**

**టెహ్రాన్,**ఇజ్రాయెల్ తొలి దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లి అలీ ఖమేనీ మృతి తీవ్ర సంచలనమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఒక్కసారిగా ఉద్రిక్తతలు తలెత్తాయి. ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీపాటు ఆయన కొడుకుల్లో ఒకరు మృతి చెందినట్టు తొలి వార్తలు వచ్చాయి. అయితే తాజా సమాచారం ప్రకారం ఆయన కుమారులు నలుగురు క్షేమంగా ఉన్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు ఆన్‌లైన్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. ఖమేనీ మరణించినప్పటికీ ఆయన నలుగురు కొడుకులైన ముస్తాఫ్ ఖమేనీ, మొజ్తబా ఖమేనీ, మసూదు ఖమేనీ, మెయిసమ్ ఖమేనీలు సురక్షిత ప్రాంతంలో ఉన్నట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. వారి ఫోటోలు సర్క్యులేట్ అవుతున్నాయి. ఖమేనీ మృతి తర్వాత సుప్రీం లీడర్ ఎంపిక కోసం అన్వేషణ జరుగుతున్న తరుణంలో ఫోటోలు విడుదల కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఖమేనీ తన వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ రహస్యంగా ఉంచేవారు. అరుదుగా మాత్రమే ఆయన తన భార్య, కుమారులతో కనిపించే వారు. క్రియాశీలక రాజకీయాలకు కుమారులను దూరంగా ఉంచేవారు. ఆయన కుటుంబంలోని ఒకరిద్దరు మాత్రమే రాజకీయాల్లో ప్రభావం కనబరచే వారని చెబుతుంటారు. ఖమేనీ భార్య మన్సూరే భోజస్తే బాఘెర్జాదే ఎప్పుడూ ప్రచారానికి దూరంగానే ఉండేవారు. ఇరాన్‌లోని ఓ ప్రముఖ వ్యాపారి కుటుంబంలో 1947లో ఆమె జన్మించారు. 1964 ఖొమేనీని వివాహమాడారు. ఇరాన్‌లోని తలెత్తిన ఇస్లామిక్ విప్లవంతో సహా ఇరాన్ రాజకీయ చరిత్రలో సంక్లిష్ట పరిస్థితి ఏర్పడినప్పడల్లా ఖమేనీకి ఆమె బాసటగా నిలిచారు.

## పోలీసులతో టచ్‌లో మావో అగ్రనేత గణపతి ?

➢ మొదటి పేజీ తరువాయి

అప్పగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి పిలుపు ఇచ్చిన గంటల్లోనే గణపతి పోలీసుల టచ్‌లోకి వచ్చాడంటూ వార్తలు రావటం గమనార్హం. ఇకపోతే నేటితో తెలంగాణ మావోయిస్ట్ రాష్ట్ర కమిటీ అంతర్థానమైంది డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. తెలంగాణకు చెందిన 7 మంది మావోయిస్టులు మాత్రమే మిగిలి ఉన్నారని, ఆ ఏడు మంది తెలంగాణలో కాకుండా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని వెల్లడించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 'మావోయిస్టు అగ్రనేత గణపతి అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన అనారోగ్య కారణాలతో అజ్ఞాతంలో ఉన్నట్టు సమాచారం ఉంది. లొంగిపోవాలని గణపతికి విజ్ఞప్తి చేస్తున్నాము. మావోయిస్టు అగ్ర నేతలు లొంగిపోవడంతో.. రాష్ట్ర కమిటీ నేతలు, కమిటీ సభ్యులు కూడా లొంగిపోవడానికి ముందుకు వస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని లొంగిపోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రస్తుతం లొంగిపోయిన 130 మందిని వివిధ ప్రాంతాల నుండి తీసుకుని వచ్చాం. 130 మందిని ఒక చోట చేర్చడానికి మా డిపార్ట్‌మెంట్ తీవ్రంగా శ్రమించింది. లొంగిపోయిన మావోయిస్టులకు నిబంధనలకు అనుగుణంగా పునరావాసం కల్పిస్తాం' అని అన్నారు.

## రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

➢ మొదటి పేజీ తరువాయి

సాగునీరు లేక అన్నదాతలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు....? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లగలరా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించేది కాళేశ్వరం నీళ్లేతోనేనని తేల్చిచెప్పారు. తమపై చిల్లర వ్యాఖ్యలను బంద్ చేయాలని.. లేకపోతే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని అడ్డగోలు ఆరోపణలు చేస్తారా..? అని ఆగ్రహించారు. ఈ ప్రాజెక్టును ఎండబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ పిల్లర్లను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరిచ్చారా....? అని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## మహిళల రక్షణ సమాజం బాధ్యత

➢ మొదటి పేజీ తరువాయి

ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసే విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపు లను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతినే అవమానిస్తారా ?

- **ఇది సిగ్గుచేటైన విసయంగా పరిగణిస్తున్నాం**
- **ముర్ముకు బెంగాల్‌లో అవమానంపై మమతపై మోడీ ఆగ్రహం**

**న్యూఢిల్లీ,** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమబెంగాల్‌లో పాల్గొనాల్సిన అంతర్జాతీయ సంతాల్ కాన్ఫరెన్స్ వేదికను మార్చడం, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ కార్యక్రమానికి గైర్హాజరు కావడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో స్పందించారు. ఇది సిగ్గుచేటని, మునుపెన్నడూ జరగలేదని టీఎంసీ పైన, మమతా బెనర్జీ ప్రభుత్వంపైన మండిపడ్డారు. 'ఇది సిగ్గుచేటు వ్యవహారం. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ప్రజాస్వామ్యం, గిరిజన వర్గాల సాధికారతకపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరి నైతికస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఈ చర్య ఉంది. గిరిజన కమ్యూనిటీకి చెందిన రాష్ట్రపతి వెలిబుచ్చిన ఆవేదన దేశ ప్రజల మనసుల్లో అపార దుఃఖాన్ని కలిగించింది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమబెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం అన్ని హద్దులు అతిక్రమించిందనీ, రాష్ట్రపతికి జరిగిన అవమానానికి ప్రభుత్వ యంత్రాగానిదే బాధ్యత అని అన్నారు.ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు హాజరయ్యేందుకు రాష్ట్రపతి సిలిగురికి వెళ్లారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్రపతికి ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, సీనియర్ అధికారులు కానీ స్వాగతం పలకాల్సి ఉంది. అయితే అధికారికంగా స్వాగతించడానికి ప్రభుత్వం తరఫున ఎవరూ రాలేదు. ముందుగా అనుకున్న సదస్సు వేదికకు భద్రతా కారణాలతో ప్రభుత్వం అనుమతి కూడా ఇవ్వలేదు. ఈ పరిణామాలపై రాష్ట్రపతి అసహనం వ్యక్తం చేశారు. దీనికి కారణం ఏమిటో వారికే తెలియాలని, అయితే తనపై మమత ప్రభుత్వంపై ఎలాంటి ద్వేషంలేదని, ఆమె తనకు సోదరితో సమానమని అన్నారు. తాను కూడా బెంగాల్ కూతుర్నేనని గుర్తుచేశారు.

## ట్రంప్ తదితరుల హత్యకు ప్లాన్

➢ మొదటి పేజీ తరువాయి

వాదనలు జరుగుతున్నాయి. అయితే ఇరాన్‌లోని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్‌తో కలిసి హత్యలకు ప్లాన్ చేసినట్లు ఆసిఫ్ మర్చెంట్ అంగీకరించాడు. అయితే టెహ్రాన్‌లో ఉన్న తన ఫ్యామిలీని కాపాడుకోవాలన్న భయంతో ఆ పనిచేసినట్లు చెప్పాడు. ఇరాన్ టాప్ కమాండర్ ఖాసీం సులేమాని హత్యకు ప్రతీకారంగా.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో సహా ఇతర రాజకీయ నేతల హత్యకు కుట్రలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటోన్న పాకిస్థాన్ వ్యాపారి ఆసిఫ్ మర్చంట్ ను యూఎస్‌లోని బ్రూక్లిన్ న్యాయస్థానం దోషిగా తేల్చింది. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. ఇరాన్‌తో సంబంధాలున్న అతడికి ఈ కుట్ర కేసులో జీవిత ఖైదు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ వద్ద ఆసిఫ్ మర్చంట్ శిక్షణ పొందినట్లు రుజువైందని అమెరికా న్యాయస్థానం పేర్కొంది. ప్రముఖ రాజకీయ నాయకుల హత్య కోసం ఐఆర్‌జీసీ తనను 2024లో అమెరికాకు పంపించిందని అతడు విచారణలో అంగీకరించాడు. అయితే, తుది లక్ష్యం ఎవరనేది తనకు వెల్లడించలేదని తెలిపాడు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, మాజీ అధ్యక్షుడు జో బైడెన్ , 2024 అధ్యక్ష రేసులో ఉన్న నిక్కీ హేలితో సహా పలువురు కీలక రాజకీయ నేతలు తమ టార్గెట్‌లో ఉన్నట్లు పేర్కొన్నాడు. అయితే, ఈ ఆరోపణలను ఇరాన్ గతంలోనే ఖండించింది. ఈ హత్య కుట్రతో తమకు సంబంధం లేదని తెలిపింది. పాకిస్థాన్‌లోని పలు బ్యాంకుల్లో కొన్నేళ్ల పాటు పనిచేసిన ఆసిఫ్.. ఆ తర్వాత వస్త్ర వ్యాపారంలోకి అడుగుపెట్టాడు. అతడికి పాక్‌లో వివాహం కాగా.. ఇరాన్‌కు చెందిన మహిళనూ పెళ్లి చేసుకున్నట్లు తెలిసింది.

## మహిళల హాకీకి మహత్తర ఏర్పాట్లు

- **అంతర్జాతీయ టోర్నీలకు కేరాఫ్ గా హైదరాబాద్**
- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు జితేందర్ రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 7((అక్షరం న్యూస్)** మన జాతీయ క్రీడ అయిన హాకీ కి పునర్వైభవం తెచ్చేందుకు, హాకీ లో మహిళల భాగస్వామ్యం పెంచడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు వరల్డ్ మహిళల హాకీ క్వాలి÷రైగ్ మ్యాచ్ లను గచ్చిబౌలిలో నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళల హాకీ క్వాలి÷యింగ్ టోర్నమెంట్ సందర్భంగా ఈ రోజు గచ్చిబౌలి స్టేడియంలో ఈ పోటీలో పాల్గొంటున్న ఎనిమిది జట్ల కెప్టెన్లతో కలిసి ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగాఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన జాతీయ క్రీడ హాకీ కి పునర్ వైభవం తీసుకురావడానికి క్రీడల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విధంగా స్ఫూర్తి కలిగించడానికి అంతర్జాతీయ మహిళా హాకీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోని బాలాదేవి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ క్రీడా శాఖ సహకారంతో గచ్చిబౌలి హాకీ స్టేడియంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ టోర్నమెంట్ కు కావలసిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేయగలిగామని అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ దాదాపు రెండు నెలల నుంచి చేసిన కృషి ఫలితంగా గచ్చిబౌలిలో ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ను నిర్వహించ బోతున్నామని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో మాట్లాడిన 8 జట్ల కెప్టెన్లు తెలంగాణ క్రీడా శాఖ చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ ఆతిథ్యం ఆదరణ పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. అద్భుతమైన హాకీ కి గచ్చిబౌలి ఆస్ట్రో టర్ఫ్ వేదిక కాబోతుందని అన్నారు.

## సింగరేణి సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్






భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం/ మార్చ్ 7/ అక్షరం న్యూస్ –:

జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్, ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, పరస్పర సహకారంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ కూడా పాల్గొన్నారు.

## భోజనం చేసిన తరువాత ఈ సమస్యలు వస్తున్నాయా..?

- దానికి కారణం ఏమిటో, ఎలా నివారించాలో తెలుసుకోండి..!

తేలికపాటి లేదా భారీ భోజనం చేసిన తరువాత చాలా మంది తీవ్రమైన ఉబ్బరం,



మలబద్దకం వంటి జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారని ఇటీవలి అధ్య యనాలు చెబుతున్నాయి. ఇటువంటి అసౌకర్యానికి ప్రధాన కారణం SIBO (Small Intestinal Bacterial Overgrowth) అని వైద్యులు చెబుతున్నారు. SIBO అనేది పెద్ద ప్రేగులో ఉండే బ్యాక్టీరియా చిన్న ప్రేగులో ఎక్కువగా పెరగడం. చిన్న ప్రేగు ఆహారాన్ని జీర్ణం చేయటంతో పాటు పోషకాలను శరీరం గ్రహించేలా చేయడం, ఆహారాన్ని ముందుకు కదిలించడం వంటి పనులను నిర్వర్తిస్తుంది. చిన్న ప్రేగులో ఈ బ్యాక్టీరియా ఎక్కువగా ఉండడం వల్ల ఆహారం ఎక్కువగా ఫెర్మెంటేషన్ అవుతుంది. పోషకాలు శరీరానికి అందకకుండా పోతాయి. గ్యాస్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. దీని వల్ల పొట్ట ఉబ్బరం, మలవిసర్జనలో మార్పులు, కడుపు నొప్పి, అలసట, పొట్ట పెద్దగా కనిపించడం, గ్యాస్, మలబద్దకం, విరేచనాలు, తక్కువ తిన్నా కూడా పొట్ట నిండిన భావన కలగడం, పోషకాల లోపాలు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా కొన్ని సందర్భాల్లో మెదడు మబ్బుగా ఉండడం, ఆందోళన, చర్మ సమస్యలు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇక SIBO కు గలకారణాలను ఇప్పుడు తెలుసుకుందాం.

### కారణాలు ఇవే..

దీర్ఘకాలిక ఒత్తిడి, డయాబెటిస్, హైపో థైరాయిడిజం, వృద్ధాప్యం, ఇన్ఫెక్షన్ కారణంగా జీర్ణాశయ సామర్థ్యం తగ్గుతుంది. దీని వల్ల ఆహారం లేదా బ్యాక్టీరియా చిన్న ప్రేగులోనే నిలిచిపోతాయి. దీర్ఘకాలం పాటు పీపీఐ మందులు వాడటం, వయసు పెరగడం లేదా జింక్ లోపం కారణంగా కడుపులో ఆమ్లం తగ్గుతుంది. ఆమ్లం తక్కువవడం చేత బ్యాక్టీరియా చనిపోకుండా చిన్న ప్రేగులోకి చేరతాయి. అలాగే బైల్ లేదా ఎంజైమ్ ల ప్రవాహం తక్కువైతే ఆహారం పూర్తిగా జీర్ణం కాకుండా మిగిలిపోతుంది. దీంతో బ్యాక్టీరియా ఎక్కువగా పెరుగుతుంది. పాత శస్త్రచికిత్సలు, IBS లేదా ుఱఅజవతీఱఎబశ్రీఖ వంటి సమస్యలు చిన్న ప్రేగులో బ్యాక్టీరియాను చిక్కుకునేలా చేస్తాయి. ఇక SIBO ను బ్రీత్ టెస్ట్ ద్వారా గుర్తిస్తారు. ఇందులో వ్యక్తికి గ్లూకోజ్ కలిపిన ద్రవణాన్ని తాగిస్తారు. కొద్ది సమయం తరువాత శ్వాస నమూనాలను తీసుకుని పరీక్షిస్తారు.

### ఏం చేయాలి..

SIBO తో బాధపడే వారు కొన్నిసార్లు ప్రోబయోటిక్స్ తీసుకోవడం వల్ల లక్షణాలు మరింత పెరిగే అవకాశం ఉంది. కనుక ఆహార నియంత్రణ, ఫెర్మెంటేషన్ ను తగ్గించడం, కడుపులో ఆమ్లాన్ని మెరుగుపరచడం, ఎంజైమ్ లు, బైల్ సరైన స్థాయిలో ఉండేలా చేయడం, బ్యాక్టీరియా అధిక వృద్ధిని తగ్గించడానికి హెర్బల్ లేదా ఔషధ యాంటీమైక్రోబియల్స్ ను ఉపయోగించడం, జీర్ణాశయ సామర్థ్యాన్ని పునరుద్ధరించడం, జీర్ణాశయ లైనింగ్‌ను బలపరచడం వంటివి చేయాలి. ూ×దీూ తగ్గిన తర్వాత మాత్రమే ప్రోబయోటిక్స్ వాడడం మంచిది. ఈ విధంగా తగిన చర్యలు తీసుకుంటూ మెరుగైన చికిత్స తీసుకోవడం ద్వారా ఈ సమస్య నుండి బయటపడవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

## జీఎల్‌పీ-1 మందులను వాడడం ఆపేశారా.. అయితే ఇంకా ఎక్కువ బరువు పెరుగుతారట..

అధిక శరీర బరువు కారణంగా అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. దీంతో చాలా మంది శరీర బరువును తగ్గించుకోవడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వాటిలో బరువు తగ్గే ఇంజెక్షన్ లను వాడడం కూడా ఒకటి. ఇవి బరువు తగ్గడంలో చాలా సహాయపడతాయి. సెమాగ్లుటైడ్, టిర్జెపటైడ్ వంటి మందులు ఆకలిని తగ్గిస్తాయి. పొట్ట ఖాళీ అవ్వడాన్ని తగ్గిస్తాయి. జీవక్రియ నియంత్రణను మెరుగుపరుస్తాయి. దీంతో సులభంగా బరువు తగ్గవచ్చు. అయితే ఈ మందుల వాడకం ఆగిన తరువాత ప్రయోజనాలు త్వరగా తగ్గుతాయని కొత్త పరిశోధనలు తెలియజేస్తున్నాయి.

### మొదటి సంవత్సరంలో మళ్లీ బరువు పెరుగుదల..

ఈ మందులు వాడడం ఆపిన తరువాత చాలా మంది త్వరగా బరువు తిరిగి పొందుతారని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. చికిత్స ఆపేసిన తరువాత మొదటి సంవత్సరంలోనే కోల్పోయిన బరువులో ఎక్కువ భాగాన్ని తిరిగి పొందుతారని, ఊబకాయం ఒక దీర్ఘకాలిక వ్యాధిలా ప్రవర్తిస్తుందని నిపుణులు చెబుతున్నారు. చికిత్స ఆపిన తరువాత వ్యక్తులు నెలకు దాదాపు 0. 4 కిలోల బరువు తిరిగి పొందుతున్నారని 9వేల మందికి పైగా జరిపిన పరిశోధనల్లలో వెల్లడైంది.

# స్త్రీ లేకపోతే మానవ మనుగడే లేదు










**స్త్రీని గౌరవించండి. ఆమె మీ తల్లి, చెల్లి, ఆలి, తనయ**

**షేఖ్ అబ్దుల్ బాసిత్.**

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 7/ అక్షరం న్యూస్ –:

మానవ మనుగడకు మూలాధారం, సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ అని, స్త్రీలను సమస్థానంతో గౌరవించాలని, మోడ్రన్ ఇక్రా స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ అన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మోడ్రన్ ఇక్రా స్కూల్ లో ముందస్తుగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,.ఒక స్త్రీ తల్లిగా జన్మను ఇస్తుంది తన సుఖసంతోషాలు త్యాగం చేసి కుటుంబ బాగోగులు చూస్తుంది చెల్లిగా ప్రేమను పంచి, భార్యగా ఇంటి బాగోగులు చూస్తూ, కూతురిగా ఆనందాలు పంచే స్త్రీలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణింగలనని నేడు స్త్రీలు నిరుపినిస్తున్నారు అని ఆయన అన్నారు.

భారతీయ సంస్కృతి లో స్త్రీలకు అత్యుత్తమ స్థానం ప్రస్త?తావించబడింది అని అన్నారు.

"తల్లి పాదాల చెంత స్వర్గం ఉంది."

"ఎవరైతే మీ భార్య పట్ల మంచితనం తో వ్యవహరిస్తారో వారే మీలో ఉత్తములు."

"ఇద్దరు లేక ముగ్గురు కూతుళ్లను లేదా సోదరీమణులను పెంచి పోషించి వారి కాళ్ళ మీద వారు నిలబడేలా కృషి చేస్తారో వారికి స్వర్గం గ్యారంటీ" అని అన్నారు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం.

నేటి ఆధునిక యుగంలో కూడా ఇంకా స్త్రీలు వివక్షకు గురవుతున్నారు అంటే ఇది చాలా దురదృష్టకరమైన విషయం. విద్యార్థులు చిన్ననాటి నుంచే స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలి అని అన్నారు.

ఈ సందర్భంగా చిన్నారులు తెలుగు, హిందీ, ఆంగ్లం లో మహిళల ఔన్నత్యాన్ని చాటి చెపుతూ చేసిన ప్రసంగాలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, లక్ష్మీ ప్రసన్న, సరస్వతి, నుసరత్, జేఫీషా, విజయలక్ష్మి, శిరీషా, నీల, సల్మా, నాజీయ సుల్తానా, సుహాన, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలి -- జిల్లా కలెక్టర్ అంకిత్.




భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / మార్చ్ 7 / అక్షరం న్యూస్ –:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి వైద్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు మొత్తం 99 రోజులపాటు చేపట్టనున్న కార్యాచరణపై జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోజువారీ వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మొత్తం కార్యక్రమాన్ని నాలుగు దశల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు.

మొదటి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజులపాటు మాతా--శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు మరియు వృద్ధుల ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న సుమారు లక్షా 80 వేల స్వయం సహాయక సంఘాల మహిళలకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలు మరియు పాఠశాలల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో సీపీఆర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారో, ఎన్ని చోట్ల వైద్య శిబిరాలు నిర్వహించారో సంబంధిత నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ప్రభుత్వ ఆస్తుల ధృవీకరణ వంటి పరిపాలనా అంశాలను కూడా సమాంతరంగా సరిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వయం సహాయక సంఘాల మహిళల కోసం హెల్త్ ప్రొఫైల్ తయారీ కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించేలా ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ దశలో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు సబ్‌సెంటర్ల పరిధిలో విస్తృత స్థాయిలో స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా డే కేర్ క్యాన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవల మ్యాపింగ్ చేపట్టాలని సూచించారు. అదేవిధంగా డయాలసిస్ చికిత్స పొందుతున్న రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.

ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న టీబీ ముక్త్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు జిల్లాలో టీబీ కేసులను గుర్తించడంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. టీబీ పరీక్షల నిర్ధారణకు అవసరమైన కిట్ల వివరాలను నివేదికలో అందించాలని ఆదేశించారు. ఎండలు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో వడదెబ్బ నివారణకు అవసరమైన అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినంతగా నిల్వ ఉంచాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. మే 16 నుంచి జూన్ 12 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ దశలో పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత విస్తరించనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ మెడికల్ వాహనాల ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి పేద ప్రజలకు వైద్య సేవలు చేరువ చేయాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ మేళాలు నిర్వహించి కల్తీ ఆహార పదార్థాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హోటళ్లు, ఐస్‌క్రీమ్ దుకాణాలు వంటి ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. కలుషిత ఆహారంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులను ప్రశంసాపత్రాలు అందజేసి సన్మానించాలని సూచించారు. జిల్లాలో శిశు మరణాల రేటు శూన్యానికి చేరుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న సామ్, మ్యామ్ పిల్లలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి మహిళా శిశు సంక్షేమ శాఖతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వైద్యశాఖ పనితీరుపై అన్ని పారామీటర్లలో ప్రతినెల సమగ్ర నివేదికను అందించాలని డీఎంహెచ్ఓను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది కొరతపై అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, డి సి హెచ్ ఓ రవిబాబు, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల సూపర్డెంట్లు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణములు, వివాహ ప్రోత్సాహక బహుమతి









**దివ్యాంగులకు మరియు ట్రాన్స్ జెండర్ పర్సన్స్ కు ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీం సబ్సిడీ పంపిణీ.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 7 / అక్షరం న్యూస్ దివ్యాంగులకు సహాయ ఉపకరణములు పంపిణీ కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా అధ్యక్షత వహించారు. జిల్లాలోని దివ్యాంగులు సహాయ ఉపకరణాలు కొరకు టీజీఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిని జిల్లా సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసిన వారికి తెలంగాణ వికలాంగుల కోపరేటివ్ కార్పొరేషన్ ద్వారా అందచేసిన సహాయ ఉపకరణాలు కొత్తగూడెం నియోజకవర్గ లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దివ్యాంగులకు వారి దిన వారి చర్యలలో సహాయ ఉపకారణములు ఎంతో ఉపయోగపడతాయని, లబ్ది దారులు జాగ్రత్తగా వినియోగించుకోవాలని అన్నారు. రెట్రో ఫిట్టెడ్ మోటర్ వెహికల్స్ (స్కూటీ) అర్హులైన లబ్ది దారులకు సి.ఎస్.ఆర్. ద్వారా సహాయ ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకుంటామని, జాబితా తయారు చేసి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ట్రాన్స్ జెండర్ పర్సన్స్ సమాజంలో వివక్షకు గురికాకుండా సొంతంగా ఉపాధి పొందేలా ప్రభుత్వం ఋణాలు మంజూరు చేస్తుందని ఐదుగురికి సబ్సిడీ రుణాలు మంజూరు చేసి వారి సొంత కాళ్ల మీద నిలబడాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులకు రెట్రో ఫిట్టర్ మోటార్స్ వెహికల్స్ 25, బ్యాటరీ ట్రై సైకిళ్లు–7, బ్యాటరీ వీల్ చైర్ 7, దివ్యాంగుల ఎకనమిక్ రీహాబిలిటేషన్ సబ్సిడీ 8 మందికి, వివాహ ప్రోత్సాహక బహుమతి 8 మందికి, ట్రాన్స్ జెండర్స్ ఆర్థిక పునరావస పథకం సబ్సిడీ 5 మొత్తం 60 మంది లబ్ధిదారులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. వేణుగోపాల్ అడిషనల్ కలెక్టర్ , మూడ్ గణేష్ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, ఎన్. శ్యామల కార్పొరేటర్, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుండపునేని సతీష్, సిబ్బంది వరప్రసాద్, నాగేశ్వరరావు, నరేష్, ప్రవీణ్ మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.





## రైతులు ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరి యా బుకింగ్ చేసుకోవాలి

### సొసైటీ సీఈఓ: విశ్వనాథం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 7/అక్షరం న్యూస్: రైతులు ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయ అవసరాల కోసం సరఫరా చే యబడే యూరియా ఎరువుల పంపిణీ స క్రమంగానిర్వహించేందుకుప్రభుత్వం యూ రియా బుకింగ్ విధానాన్ని అమలు చేస్తుం దని తెలిపారు ఈ విధానంప్రకారం రైతులు మొబైల్ యాప్ ద్వారానేయూరియా బుకిం గ్ చేసుకోవాలనిసూచించారుశనివారం గం డిమాసానిపేట సొసైటీ వద్దరైతులకు ఆయ న యాప్ ద్వారా యూరియా బుకింగ్ పై అ వగాహన కల్పించారు ప్రభుత్వ వ్యవసా య శాఖ యాప్ ను ఇన్స్టాల్ చేసి యాప్ ఓపెన్ చేసి రైతు మొబైల్ నెంబర్ నమోదు చేయాలని మొబైల్ నెంబరు నమోదు చేశా క జిల్లా సెలెక్ట్ చేయాలని తరువాత సెండ్ ఓటిపి క్లిక్ చేసి ఫోన్ కు వచ్చిన ఓటీపీ ఎం టర్ చేయాలని సూచించారు రైతులు వాడే సెల్ నెంబర్ తప్పనిసరిగా పట్టా పాస్ బుక్ తో లింక్ అయి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్ చంద్రయ్య సొసైటీ సిబ్బంది ప్రభాకర్ దాస్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాలతో వ్యక్తి ఆత్మహత్య

### ఎస్ ఐ: బి మహేష్ కుమార్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 7/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మండలం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన సంభారపు శ్రీని వాస్ అనారోగ్యంతోబాధపడుతూ తన ఇం ట్లోని దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చే సుకున్నట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకా రం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న శ్రీనివాస్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్న నయంకాకపోవడంతో జీవి తంపై విరక్తి చెందిఉరివేసుకుని ఆత్మహత్య కు పాల్పడినట్లు ఆయన తెలిపారు అతని భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తె లిపారు మృతుడికి ఇద్దరు కుమారులు ఉ న్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక..

# ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభం





- సుజాతనగర్ పీహెచ్‌సీలో వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్.
- ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు : జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / మార్చ్ 7 / అక్షరం న్యూస్ – :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్ వైద్యులు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.

లిఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూలి క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు ఈ వైద్య శిబిరాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు శిబిరాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రక్తపరీక్షలు, కీళ్ల సమస్యలకు సంబంధించిన పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు వంటి ఆరోగ్య పరీక్షలను ప్రజలు చేయించుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు.

అవసరమైతే రోగులను కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసి అక్కడ అందుబాటులో ఉన్న అన్ని ప్రధాన పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్, ఎక్స్-రే వంటి పరీక్షలు అందుబాటులో ఉన్నందున అవసరమైన వారికి అక్కడ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ఉచిత వైద్య శిబిరాలను దశల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు సుజాతనగర్, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రతిరోజు రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చొప్పున ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు.ఈ వైద్య శిబిరాలలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ, డెంటల్, ఆప్తమాలజీ వంటి ఆరు విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు అవసరమైతే మెరుగైన చికిత్స కోసం పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఈ ఉచిత వైద్య శిబిరాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు ఈ సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, తాసిల్దార్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ రమేష్, ఎంపీడీవో భారతి సంబంధిత శాఖల అధికారులు వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..






## గుండె జబ్బులకు ఇవే ప్రధాన కారణాలు..

- వీటి నుంచి తప్పనిసరిగా బయట పడాల్సిందే..

నిద్రలేమితో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందని చెప్పవచ్చు. నిద్రలేమి కారణంగా అనేక అనారోగ్య సమస్యలను కూడా ఎదుర్కోవాల్సి వస్తుంది. నిద్రలేమి, అబ్ స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా వంటి రెండు సమస్యలతో బాధపడుతున్న వారిలో అధిక రక్తపోటుతో పాటు గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు పరిశోధనల ద్వారా కనుగొన్నారు. దాదాపు ప్రపంచ వ్యాప్తంగా 32 శాతం మరణాలు నిద్రలేమి కారణంగా వచ్చే గుండెపోటు, స్ట్రోక్ ల కారణంగానే జరుగుతున్నాయని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. నిద్రలేమి , అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా, కోమోర్బిడ్ నిద్రలేమి వంటి సమస్యలతో బాధపడే వారిలో గుండె జబ్బులు వచ్చే అవకాశం మరింత ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.



### నిద్రను కూడా పరిగణనలోకి తీసుకోవాలి..

సాధారణంగా ఈ రెండు సమస్యలను వేర్వేరుగా గుర్తించి చికిత్స చేస్తారు. కానీ చాలా మందికి ఇవి రెండు ఒకేసారి ఉంటున్నాయని ఇవి రెండు కలిసి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని నిపుణులు తెలియజేస్తున్నారు. నిద్రించే సమయంలో గుండె, రక్తనాళాలు పునరుద్ధరణ అవుతాయి. కానీ సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల గుండెకు సరైన విశ్రాంతి దొరకదు. రక్తనాళాల పనితీరు దెబ్బతింటుంది. గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇతర హృదయ సంబంధ ప్రమాద కారకాల మాదిరిగానే నిద్రను కూడా పరిగణనలోకి తీసుకోవాలని నిద్రలేమి, స్లీప్ అప్నియాను విడిగా కాకుండా కలిపి అంచనా వేయాలని చెబుతున్నారు. నిద్రలేమి వంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలని దీని ద్వారా హృదయ సంబంధ వ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని సూచిస్తున్నారు.

## డయాబెటిస్ ఉన్నవారు స్ట్రాబెర్రీలను తినవచ్చా..?

- వైద్యులు ఏమంటున్నారు..?



ఈ సీజన్ లో లభించే పండ్లల్లో స్ట్రాబెర్రీలు కూడా ఒకటి. వీటి రంగు, రుచి కారణంగా వీటిని చాలా మంది ఇష్టపడతారని చెప్పవచ్చు. అలాగే డెజర్ట్ లల్లో కూడా వీటిని ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. పిల్లలు కూడా వీటిని ఇష్టంగా తింటూ ఉంటారు. స్ట్రాబెర్రీలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. అయితే మధుమేహంతో బాధపడే వారు స్ట్రాబెర్రీలను తీసుకోవచ్చా లేదా అనే సందేహం తరచూ కలుగుతూ ఉంటుంది. మధుమేహంతో బాధపడే వారు ఆహారం తీసుకునే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వారు చేసే చిన్న పొరపాట్లు కూడా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతూ ఉంటాయి. మరి మధుమేహ వ్యాధి గ్రస్తులు స్ట్రాబెర్రీలను తీసుకోవచ్చా.. లేదా.. దీని గురించి వైద్యులు ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

### మితంగా తీసుకోవచ్చు..

మధుమేహ వ్యాధి గ్రస్తులు మితంగా స్ట్రాబెర్రీలను తీసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. వీటిని రోజూ తీసుకోవడం వల్ల ప్రీ డయాబెటిస్ ఉన్న వారిలో ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు మెరుగుపడడంతో పాటు వాపును తగ్గించడంలో కూడా ఇవి ఉపయోగపడుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. 12 వారాల పాటు ఒక పెద్ద కప్పు స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు లభించడంతో పాటు ఆరోగ్యకరమైన గ్లూకోజ్ ప్రతిస్పందనలను కూడా చూడవచ్చని నిపుణులు పరిశోధనల ద్వారా వెల్లడించారు. స్ట్రాబెర్రీలు పోషకాలను కలిగి ఉండడంతో పాటు తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయని ఇవి రక్తంలో చక్కెర స్థాయిల్లో వచ్చే హెచ్చు తగ్గులను తగ్గించడంలో సహాయపడతాయని వైద్యులు తెలియజేస్తున్నారు.

# గద్దర్ సినీ అవార్డుల ప్రకటన

- చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు
- కమలహాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు
- సుద్దాల అశోక్ తేజకు సినారె అవార్డు
- ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి
- ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా
- ఉత్తమ తృతీయ చిత్రంగా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో
- ఉత్తమ నటుడిగా నాగచైతన్య..ఉత్తమ నటిగా రష్మిక మందన్నా
- ఉత్తమ దర్శకుడిగా సాయిలు
- ఉత్తమ సంగీత దర్శకుడు - మార్క్ రాబిన్
- ఉగాది రోజు అవార్డుల బహుకరణ




హైదరాబాద్, మార్చి 7 గద్దర్ సినీ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 2025లో విడుదలైన చిత్రాలకు గద్దర్ అవార్డులను శనివారం ప్రకటిం చారు. అగ్ర నటుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారం తో సత్కరించనున్నారు. ఇక, ప్రముఖ నటుడు కమల్ హాసన్ ను పైడి జయరాజ్ అవార్డు, గేయ రచయిత సుద్దాల అశోక్ తేజను సినారె అవార్డు వరించింది. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికెట్ పొందిన చిత్రాలకు, షార్ట్‌ఫిల్మ్‌లకు ఈ అవార్డులు ప్రకటించారు. మార్చి 19 ఉగాది రోజున ఈ పురస్కారాల ప్రదానం జరగనుంది. ఈ ప్రకటన సినీ వర్గాల్లో, అభిమానుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. గతేడాది ప్రారంభమైన ఈ పురస్కారాల పరంపర, ఈసారి మరిన్ని ప్రతిష్ఠాత్మక విభాగాలతో ముందుకు వచ్చింది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవికి 'ఎన్టీఆర్ నేషనల్' అవార్డు ప్రకటించడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డుల స్థానంలో సినీ కళాకారులకు గద్దర్ అవార్డులను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దాదాపు దశాబ్ద కాలంపాటు నిలిచిపోయిన ప్రభుత్వ పురస్కారాల సంప్రదాయం రేవంత్‌రెడ్డి సర్కార్‌లో మళ్లీ ప్రారంభం కావడంతో కళాకారులకు ఎంతగానో ప్రోత్సాహంగా ఉందని సినీ ప్రముఖులు చెబుతున్నారు. ఈసారి ఉగాది రోజున సినీతారల సందడితో ఈ వేడుకను అత్యంత వైభవంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహించనుంది.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' రెండో విడత విజేతలను జ్యూరీ కమిటీ ప్రకటించింది. ఈ ఏడాది అవార్డుల్లో దిగ్గజ నటీనటులు, సాంకేతిక నిపుణులకు పెద్దపీట వేశారు. ఈ ఏడాది వివిధ విభాగాల్లో ఎంపికైన ప్రముఖుల జాబితాను ప్రకటించింది. స్పెషల్ అవార్డుల విభాగంలో ఎన్టీఆర్ జాతీయ అవార్డు – చిరంజీవిని వరించింది. రఘుపతి వెంకయ్య అవార్డు – రమేశ్ ప్రసాద్, పైడి జయరాజ్ అవార్డు – కమల్ హాసన్,నాగిరెడ్డి చక్రపాణి అవార్డు – అశ్వనీదత్,ఏఎన్ఆర్ అవార్డు – జయసుధ, టీఎల్.కాంతారావు అవార్డు – ఆర్.నారాయణ మూర్తి,సి.నారాయణ రెడ్డి అవార్డు – సుద్దాల అశోక్ తేజ,బీఎన్ రెడ్డి అవార్డు – సింగీతం శ్రీనివాసరావులను వరించాయి. ఇక ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి, ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా, ఉత్తమ తృతీయ చిత్రంగా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షోలను ఎంపిక చేశారు. ఉత్తమ నటుడు – నాగచైతన్య (తండేల్),ఉత్తమ నటి – రష్మిక (ది గర్ల్ ఫ్రెండ్), ఉత్తమ దర్శకుడు – సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి), బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ అన్ నేషనల్ ఇంటిగ్రేషన్ – తండేల్,ఉత్తమ సందేశాత్మక చిత్రం – కోర్ట్,ఉత్తమ ప్రజాదరణ చిత్రం – సంక్రాంతికి వస్తున్నాం,ఉత్తమ నూతన దర్శకుడు – సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్),ఉత్తమ బాలల చిత్రం– అనగనగా ఉత్తమ సహాయ నటుడు – శివాజీ (దండోరా), ఉత్తమ సహాయ నటి – భూమిక (యుఫోరియా),ఉత్తమ సంగీత దర్శకుడు – మార్క్ రాబిన్ (దండోరా),ఉత్తమ గాయకుడు – అనురాగ్ కులకర్ణి (రాజు వెడ్స్ రాంబాయి), ఉత్తమ గాయని – సాహితీ చాగంటి (కన్నప్ప), ఉత్తమ బాల నటుడు – మాస్టర్ రోహన్ (ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో),ఉత్తమ కథా రచయిత – గుణశేఖర్ (యుఫోరియా),ఉత్తమ స్క్రీన్ ప్లే – అనిల్ రావిపూడి (సంక్రాంతికి వస్తున్నాం),ఉత్తమ గేయ రచయిత – నందకిశోర్ (కుబేర),ఉత్తమ సినిమాటోగ్రాఫర్ – కార్తీక్ ఘట్టమనేని (మిరాయ్),ఉత్తమ ఎడిటర్ – శ్రీకర్ ప్రసాద్ (మిరాయ్),ఉత్తమ ఆడియోగ్రాఫర్ – ఎం.ఆర్ రాధా కృష్ణన్ (కిష్కింధపురి),ఉత్తమ కొరియోగ్రాఫర్ – సందీప్ (ఛాంపియన్),ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్ – తోటతరణి (ఛాంపియన్),ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ – గోవిందరాజు (అఖండ –2), ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ – చంద్రకాంత్ (ఛాంపియన్), ఉత్తమ యాక్షన్ కొరియోగ్రాఫర్ – పీటర్ హెయిన్స్ (ఛాంపియన్),స్పెషల్ జ్యూరీ అవార్డుల కింద శ్రీరాజ్ రాచకొండ (23 ఫిల్మ్),చైతు జొన్నలగడ్డ (రాజు వెడ్స్ రాంబాయి), రోషన్ మేక (ఛాంపియన్), అనంతిక (8 వసంతాలు)కు దక్కాయి. గద్దర్ అవార్డులపై సినీరంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ అవార్డులను మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించే వేడుకలో ప్రదానం చేయనున్నారు. స్పెషల్ జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ నేతృత్వంలోని కమిటీ ఈ అవార్డులను ఎంపిక చేసింది.

# వరుణ్ స్థానంలో సిరాజ్ జట్టులోకి !?

మరికొద్ది గంటల్లో టీ20 ప్రపంచకప్ 2026 విజేత ఎవరో తేలిపోనుంది! అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆదివారం అనగా మార్చి 8వ తేదీ జరగనున్న ఈ సూపర్ మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌కు ముందు టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్‌ను 'ప్లేయింగ్ ౧×' ఎంపిక తీవ్రంగా కలవరపెడుతోంది. సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై విజయం సాధించినప్పటికీ, భారత బౌలింగ్ విభాగంలో కొన్ని లోసుగులు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా ప్రధాన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఫామ్ టీమ్‌కు ఆందోళన కలిగిస్తోంది. ఈ టోర్నీలో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నప్పటికీ, సెమీఫైనల్‌లో వరుణ్ దారుణంగా విఫలమయ్యాడు. 4 ఓవర్లలో బౌలింగ్ సంధించి ఏకంగా 64 పరుగులు సమర్పించుకున్నాడు. వరుణ్ ప్రతి బంతికి అతిగా ఆలోచిస్తూ తన మార్క్‌ను కోల్పోతున్నాడనే వాదన వినిపిస్తుంది. వికెట్ కీపర్ సంజూ శాంసన్ అతనికి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై విజయం సాధించినప్పటికీ, భారత బౌలింగ్ విభాగంలో కొన్ని లోసుగులు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా ప్రధాన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఫామ్ టీమ్‌కు ఆందోళన కలిగిస్తోంది. ఈ టోర్నీలో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నప్పటికీ,





సెమీఫైనల్‌లో వరుణ్ దారుణంగా విఫలమయ్యాడు. 4 ఓవర్లలో బౌలింగ్ సంధించి ఏకంగా 64 పరుగులు సమర్పించుకున్నాడు. వరుణ్ ప్రతి బంతికి అతిగా ఆలోచిస్తూ తన మార్క్‌ను కోల్పోతున్నాడనే వాదన వినిపిస్తుంది. వికెట్ కీపర్ సంజూ శాంసన్ అతనికి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. కివీస్ జట్టులో నలుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నారు. వారిని అడ్డుకోవడానికి ఆఫ్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ కీలకం కాగలడు. అయితే, సుందర్‌ను తీసుకోవాలంటే ఇన్–ఫామ్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను పక్కన పెట్టడం అసాధ్యం. కాబట్టి వరుణ్ స్థానంలో సుందర్‌ను ఆడించే అవకాశాలూ ఉన్నాయి. వరుణ్ చక్రవర్తి విఫలమవుతున్న నేపథ్యంలో, అనుభవం ఉన్న కుల్దీప్ యాదవ్ పేరును కూడా మేనేజ్‌మెంట్ పరిశీలిస్తోంది. పెద్ద మ్యాచ్‌ల్లో కుల్దీప్ మ్యాజిక్ జట్టుకు ప్లస్ అవుతుందని కొందరు భావిస్తున్నారు. టీమ్‌ఇండియా ఐదో బౌలర్ కష్టాలు ఎదురుకానున్నాయి. శివమ్ దూబే ఎకానమీ రేట్ (14.12) ఆందోళనకరంగా ఉంది. ఐదో బౌలర్ కోటా పూర్తి చేయడం ఇప్పుడు తలనొప్పిగా మారింది. సాధారణంగా గెలిచే జట్టును మార్చడానికి మేనేజ్‌మెంట్ ఇష్టపడదు. ఈ సెంటిమెంట్‌ను పాటిస్తే వరుణ్‌కు మరో అవకాశం దక్కవచ్చు.ఆదివారం నాటి ఫైనల్ మ్యాచ్‌లో పిచ్ కండిషన్స్, న్యూజిలాండ్ బ్యాటర్ల బలాబలాలను బట్టి రోహిత్ శర్మ అండ్ కో తుది నిర్ణయం తీసుకోనుంది. వరుణ్ తన స్పిన్ మ్యాజిక్‌ను మళ్లీ ప్రదర్శిస్తాడా లేక సిరాజ్/కుల్దీప్ రంగ ప్రవేశం చేస్తారా అనేది ఉత్కంఠగా మారింది.

# బుమ్రా కూడా మనిషేనని, తప్పులు చేయవచ్చు

**న్యూజిలాండ్ ఆటగాడు గ్లెన్ ఫిలిప్స్**

సెమీఫైనల్లో అద్భుతమైన విజయం సాధించిన తర్వాత, టీమిండియా టైటిల్‌కు కేవలం ఒక అడుగు దూరంలో ఉంది, కానీ న్యూజిలాండ్ ఇప్పటికే మ్యాచ్‌కు ముందే తన వ్యూహాన్ని స్పష్టం చేసింది. స్టార్ న్యూజిలాండ్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గురించి ఆసక్తికరమైన ప్రకటన చేస్తూ, అతను కూడా మనిషేనని తప్పులు చేయగలడని చెప్పాడు.నిజానికి, టీ20 ప్రపంచ కప్ 2026 సెమీ–ఫైనల్లో, భారత జట్టు ఇంగ్లాండ్‌ను 7 పరుగుల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ అధిక స్కోరును నమోదు చేసింది . డెత్ ఓవర్లలో బుమ్రా అద్భుతమైన బౌలింగ్ జట్టు విజయాన్ని ఖాయం చేసింది. బుమ్రా ఫామ్‌ను దృష్టిలో ఉంచుకుని, న్యూజిలాండ్ ఆటగాళ్లు కూడా పూర్తిగా సిద్ధంగా మైదానంలోకి దిగేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఫైనల్‌కు ముందు జరిగిన విలేకరుల సమావేశంలో గ్లెన్ ఫిలిప్స్ మాట్లాడుతూ, బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడని, కానీ ప్రతి ఆటగాడిలాగే, అతను కొన్నిసార్లు తప్పులు చేస్తాడని చెప్పాడు. "బుమ్రా ఒక తెలివైన బౌలర్, చాలా వైవిధ్యం కలిగి ఉంటాడు. అతను చాలా కచ్చితమైన యార్కర్లను వేస్తాడు, ముఖ్యంగా డెత్ ఓవర్లలో, కానీ అతను కూడా మానవుడే, అతను ఒక రోజు తప్పు చేస్తే, మనం ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నాడు. ఫిలిప్స్ కూడా తన జట్టు ఒకో వ్యూహంతో మైదానంలోకి దిగదని చెప్పాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ పరిస్థితులకు అనుగుణంగా తమ వ్యూహాలను మార్చుకుంటారని వెల్లడించారు. బౌలర్లకు అనుగుణంగా తమ లైన్ అండ్ లెంగ్త్‌ను మార్చుకుంటారు. బుమ్రా నాలుగు ఓవర్లు వేయడం కూడా తమకు అనుకూలంగా మార్చుకోవాలని న్యూజిలాండ్ జట్టు భావిస్తోంది. బుమ్రా బాగా బౌలింగ్ చేస్తే, బ్యాట్స్‌మెన్ అలవాటు పడాల్సి ఉంటుందని, కానీ అతను బౌలింగ్ మిస్ అయితే, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం చాలా ముఖ్యమని ఫిలిప్స్ అభిప్రాయపడ్డాడు.మార్చి 8న జరిగే భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే ఫైనల్ మ్యాచ్ పైనే ఇప్పుడు అందరి దృష్టి ఉంది. రెండు జట్లు అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాయి. పోటీ చాలా కఠినంగా ఉంటుందని భావిస్తున్నారు. మూడోసారి ప్రపంచ కప్ గెలవాలనే కలతో భారత జట్టు మైదానంలోకి దిగుతుంది, న్యూజిలాండ్ తన తొలి టైటిల్‌ను లక్ష్యంగా పోరాడుతోంది. తత్ఫలితంగా, ఫైనల్ మ్యాచ్ బ్యాట్స్‌మెన్, బౌలర్ల మధ్య తీవ్ర పోరాటానికి సాక్ష్యంగా ఉంటుందని భావిస్తున్నారు, ముఖ్యంగా జస్ప్రీత్ బుమ్రా వంటి బౌలర్‌ను ఎదుర్కొన్నప్పుడు అది మరింత ఆసక్తిగా మారుతుంది.

## ఉస్తాద్ భగత్‌సింగ్.. నెట్‌ఫ్లిక్స్‌తో కుదరిన డీల్




ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేం దుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడు దల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న హరీశ్ శంకర్ ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభమైన కొన్ని రోజుల్లోనే ఓటీటీ డీల్ కుదిరినట్లు ఆయన తాజాగా తెలిపారు. తన వ్యక్తిగత పరిశీలన కోసం కీలక సన్నివేశాలను ఎడిట్ చేసి ఒక చిన్న వీడియో సిద్ధం చేసుకున్నానని.. ఆ విజువల్స్ చూసిన నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులు సినిమాపై సంతృప్తి వ్యక్తం చేశారని హరీశ్ శంకర్ పేర్కొన్నారు. ఆ క్లిప్స్‌లోని కంటెంట్, మేకింగ్ స్టైల్ నచ్చడంతో 20 నిమిషాల్లోనే డీల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆయన వివరించారు. రూ.80కోట్ల కు ఈ సినిమా ఓటీటీ డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ – హరీశ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఓవర్సీస్‌లో దీని బుకింగ్స్ కూడా ప్రారంభమైన విషయం తెలిసిందే.

## దురంధర్-2 ట్రైలర్ విడుదల

- 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు నిర్ణయం
- టిక్కెట్ ధరలు పెంచకుండానే బుకింగ్స్




ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్' గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్‌గా 'ధురంధర్:ది రివెంజ్' రానుంది. ఈ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మొదటి భాగం హిందీలో మాత్రమే విడుదల కాగా.. రెండో పార్ట్ హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు ఈసారి పాకిస్థాన్ భవిష్యత్‌ను నిర్ణయించేది భారత్' అంటున్నారు రణ్‌వీర్ సింగ్. ఆయన కథానాయకుడిగా ఆదిత్యధర్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్2: ది రివెంజ్'. సారా అర్జున్ కథానాయిక. మాధవన్, సంజయ్‌దత్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా శనివారం విడుదల చేసిన ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచింది. 'ధురంధర్: పార్ట్1'తో పోలిస్తే రెండో భాగంలో యాక్షన్‌తో పాటు ఎమోషనల్ డ్రామాకు పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది. మరోవైపు 'ధురంధర్'కు వచ్చిన క్రేజ్‌ను ఒడిసిపట్టుకునేందుకు చిత్ర బృందం సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా ఒకరోజు ముందుగానే పెయిడ్ ప్రీమియర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధమైంది. అంటే మార్చి 18వ తేదీ సాయంత్రం ఫస్ట్ షో నుంచే 'ధురంధర్2: ది రివెంజ్' మూవీని ప్రదర్శించబోతోంది. ఇప్పటికే బుక్‌మై షో, డిస్ట్రిక్ట్ యాప్‌ల ద్వారా టికెట్ బుకింగ్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. హిందీతో పాటు, ఇతర దక్షిణాది భాషల్లో ఈ సినిమాను తీసుకొస్తున్నా.. పెయిడ్ ప్రీమియర్స్ వరకు హిందీలోనే బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. హైదరాబాద్‌లోని వివిధ మల్టీప్లెక్స్‌లలో ఇప్పటికే టికెట్స్ అందుబాటులోకి వచ్చాయి. సాధారణంగా పెయిడ్ ప్రీమియర్స్‌కు టికెట్ ధర స్పెషల్‌గా ఉంటుంది. కానీ, 'ధురంధర్2' టికెట్ ధరల్లో ఎలాంటి పెంపు లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం బుకింగ్స్ మొదలైన నేపథ్యంలో సినిమా రన్‌టైమ్‌పైనా స్పష్టత వచ్చింది. ఇప్పటి వరకూ సోషల్‌మీడియా వేదికగా జరిగిన చర్చలకు ఫుల్‌స్టాప్ పెడుతూ 'ధురంధర్ 2: ది రివెంజ్' నిడివి 3 గంటల 55 నిమిషాలతో రానున్నట్లు బుక్‌మై షోలో చూపిస్తోంది. మొదటి భాగం 3 గంటలా 34 నిమిషాలతో పోలిస్తే చాలా ఎక్కువే. ఇంటర్వెల్‌తో కలిపి దాదాపు నాలుగు గంటలపైనే ప్రేక్షకుడు థియేటర్‌లో ఉండాలి.

గతేడాది కేవలం హిందీలోనే విడుదలైన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా హిందీతో పాటు, తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇక 'ధురంధర్2'లో అనేక ప్రశ్నలకు సమాధానం లభించనుంది.

# 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పివి సింగిల్ డోస్ వ్యాక్సిన్

- **... నేటి నుంచి జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో ప్రారంభం**



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 7 అక్షరం న్యూస్;

గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఉపయోగపడే హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి) సింగిల్ డోస్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మార్చి 8 నుంచి ప్రారంభిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో 14 సంవత్సరాలు నిండిన బాలికలు ఈ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు.వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి పెద్దపల్లి, జనరల్ ఆసుపత్రి రామగుండం, సీహెచ్‌సీ మంథని, సుల్తానాబాద్ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు మరియు పిల్లల వైద్యులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నుంచి రక్షణ కల్పించేందుకు హెచ్‌పివి సింగిల్ డోస్ వ్యాక్సిన్ ప్రాథమిక నివారణగా పనిచేస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మూడు నెలల పాటు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. అలాగే రామగుండం జనరల్ ఆసుపత్రి, మంథని మరియు సుల్తానాబాద్ సీహెచ్‌సీలలో కూడా వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు.జిల్లాలోని 14 సంవత్సరాలు నిండిన బాలికలు తమ వయస్సు నిర్ధారించే ఐడీ కార్డు తీసుకుని తల్లిదండ్రులతో కలిసి ఆసుపత్రికి రావాలని కోరారు. తల్లిదండ్రుల సమ్మతితోనే వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు. ఖాళీ కడుపుతో కాకుండా ఏదైనా ఆహారం తీసుకుని రావాలని, వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత కొంతసేపు పరిశీలన కోసం ఆసుపత్రిలో ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో టీవీవీపి ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా. శ్రీధర్, ప్రోగ్రాం అధికారులు డా. బి. శ్రీరాములు, డా. బి. కిరణ్ కుమార్, పిల్లల వైద్యులు డా. రవీందర్, డా. నరేష్, డా. శరత్ కుమార్, డా. శివాణి, స్టాటిస్టికల్ అధికారి సాలమ్మ, వీసీసీఎం అఖిల పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- **హాజరైన ఎమ్మెల్యే**




పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 7 అక్షరం న్యూస్;

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ మహిళలు పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మహిళల హక్కులు, వారి విజయాలు, సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తు చేసుకునే రోజుగా మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం అవసరమని అన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే, కమిషనర్, వైస్ చైర్‌పర్సన్ మరియు మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని అన్నారు. "ఆకాశంలో సగం... అవకాశాల్లో సగం" అనే నినాదంతో తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలు ఆర్థికంగా బలపడేలా వివిధ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మహిళను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయాలు, ప్రభుత్వ రంగం సహా ఐపీఎస్, ఐఏఎస్ వంటి ఉన్నత పదవుల్లో మహిళలు రాణించడం గర్వకారణమని చెప్పారు.అనంతరం పెద్దపల్లి మున్సిపాలిటీ తరఫున రూ.10 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్ ర్యాలీలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్‌పర్సన్ ముస్కాన్ నాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి, డీడబ్ల్యూఓ వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, మెప్మా మహిళలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

- **రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆది సాయన్న**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 07 :

యాసంగి పంటకు పెట్టుబడిగా ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆది సాయన్న, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి వర్గ సభ్యుడు కావటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని శ్రీమ న్నారాయణపురం గ్రామంలో సిపిఐ గ్రామ పార్టీ అధ్యక్షుడు తుడి బిక్షపతి అధ్యక్షత జరిగిన సమావేశంలో ముఖ్య అతిధులుగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆది సాయన్న,సిపిఐ పార్టీ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు కావటి యాదగిరి హాజరై మాట్లాడుతూ రైతులకు ఇంతవరకు రైతు భరోసా కింద పెట్టుబడి సాయం ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం,వెంటనే రైతు భరోసా నిధులు రైతులకు ఇవ్వకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండలం నాయకులు తుడి శ్రీనివాస్,తుడి వేణుబాబు, లింగాల రాములు,మరాఠీ యాదగిరి,ఇటుకల హనుమాజీ,నాయకులు స్వామి,రాములు,మల్లయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన "కోడారి శ్రీహన్ష్"

- **విలువిద్యలో సత్తాచాటిన కూనరం విద్యార్థి**



పెద్దపల్లి ప్రతినిధి మార్చి 7 అక్షరం న్యూస్;

విలువిద్యలో కునారంకు చెందిన కొడాలి శ్రీహన్ష్ సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 10, అండర్ 13, అండర్ 15 విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అండర్ 10 విభాగంలో సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ పెగడపల్లి విద్యార్థి శ్రీహన్ష్ మార్చి 8న హైదరాబాద్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొందినాడు.మంథనిలో ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కోడారి సంపత్ రజితల కుమారుడు పెగడపల్లి లోని లెర్నింగ్ స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్నాడు.విద్యార్థి తండ్రి సైతం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ దగ్గర శిక్షణ పొంది, 18 నేషనల్ పోటీలలో పాల్గొన్నారు. ఇప్పుడు కోడారి సంపత్ కుమారుడు కోడారి శ్రీహన్ష్ సైతం తండ్రి గురువు దగ్గరే శిక్షణ పొందుతున్నాడు.తండ్రి సంపత్ జాతీయస్థాయి క్రీడాకారుడు కాగా తనయుడు సైతం అదే బాటలో ప్రయాణిస్తూ రాణిస్తుండటం పట్ల కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, నిర్వాహకులు మహేందర్, సంతోష్ లు హర్షం వ్యక్తం చేశారు.

## మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే జైలు శిక్ష తప్పదు..

- **ఒక్కరికి జైలు శిక్ష విధించిన జడ్జి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మద్యం తాగి ఆ మత్తులో వాహనాన్ని రోడ్డుపై అతివేగంగా జాగ్రత్తగా నడుపుకుంటూ పోయే మందుబాబులు ట్రాఫిక్ పోలీసులకు చిక్కితే జైలుకెళ్లడం ఖాయమే. మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ రోడ్లపై తిరిగి ప్రమాదాలకు కారకులు కావొద్దనే ఆలోచనతో చట్టపరంగా కఠినశిక్షలను విధిస్తున్నారు. పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 41 మందిని శనివారం స్థానిక కోర్టులో హాజరుపర్చారు. విచారణ జరిపిన సెకండ్ క్లాస్ ఇన్చార్జి జడ్జి మంజుల.. పెద్దపల్లి శాంతినగర్ ఒకరికి ఒకరోజు జైలు శిక్షను విధిస్తూ తీర్పునిచ్చారని ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ తెలిపారు. మిగతా 40 మందికి రూ.37,200 జరిమానా విధిస్తున్నట్లు తీర్పులో పేర్కొన్నారని సీఐ వివరించారు.

## జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో మహిళా దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 7 అక్షరం న్యూస్;

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో సేవలందిస్తున్న మహిళా సిబ్బందిని సన్మానించారు.ఈ సందర్భంగా మహిళా సిబ్బంది చేత కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు వైద్య రంగంలో కీలక పాత్ర పోషిస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని మెడికల్ సూపరింటెండెంట్ డా. శ్రీధర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమునతో పాటు మహిళా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసీ, ల్యాబ్ మరియు సపోర్టింగ్ స్టాఫ్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలకు 21.04 కోట్ల ఆర్థిక సంఘం నిధులు విడుదల

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 07 అక్షరం న్యూస్

జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీలకు 21 కోట్ల నాలుగు లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం జరిగిందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న 13 గ్రామీణ మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు 2023-24, 2024-25 సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు 13 జనవరి 2026, 17 ఫిబ్రవరి 2026, 26 ఫిబ్రవరి 2026 తేదీలలో మూడు విడతల్లో మొత్తం ఇప్పటి వరకు దాదాపు 21 కోట్ల 4 లక్షల రూపాయలు విడుదల కావడం జరిగిందని, ఇందులో అన్ టైడ్ గ్రాంట్ 5 కోట్ల 73 లక్షలు, టైడ్ గ్రాండ్ 15 కోట్ల 31 లక్షలు ఉన్నాయని తెలిపారు.అన్ టైడ్ గ్రాంట్ నిధులతో సంబంధిత కరెంట్ బిల్లుల చెల్లింపు, జీతాల చెల్లింపు, ఇతర కార్యాలయ ఖర్చులు ఉంటాయని, టైడ్ గ్రాంట్ నిధులతో అభివృద్ధి పనులకు సంబంధించి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు




పెద్దపల్లి టౌన్ మార్చి 7 అక్షరం న్యూస్;

పెద్దపల్లి గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు డి ఐ ఈ ఓ కల్పన మేడం,మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజమని మేడం, టాస్క్ రీజనల్ ఆఫీసర్ కౌసల్య మేడం, డి డబ్ల్యు ఓ శ్యామల మేడం గాయత్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి మేడం గారు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మహిళల సాధికారత, సమాజంలో మహిళల పాత్ర గురించి ప్రేరణత్మకంగా ఉపన్యసించారు. అనంతరం విద్యార్థినిలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మహిళల ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీమతి కల్పన మేడం గారు ఈ సందర్భంగా కళాశాల నిర్వహణ మహిళల సాధనలను ప్రశంసిస్తూ విద్యార్థి విద్యార్థులను అభినందించారు. కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ గారు మరియు వారి సతీమణి అల్లెంకి రజనీ దేవి గారు కలిసి ముఖ్య అతిథులను మరియు కళాశాల మహిళా ఉపాధ్యాయురాళ్ళను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే . రవీందర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్పెషలిస్ట్ వైద్య శిబిరాలు

- ...ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- డీఎంహెచ్‌వో డా. ప్రమోద్ కుమార్



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 7 అక్షరం న్యూస్,;

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 100 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్పెషలిస్ట్ వైద్య సేవలను అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. మార్చి 6 నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి రోజు ఒక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరాల్లో గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, ఆప్తల్మాలజీ, జనరల్ మెడిసిన్, డెంటల్ వంటి విభాగాలకు చెందిన స్పెషలిస్ట్ వైద్యులు సేవలు అందిస్తారని పేర్కొన్నారు. సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఈ శిబిరాలకు ప్రజలు హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందాలని ఆయన సూచించారు.

**శిబిరాల షెడ్యూల్ ఇలా ఉంది:**

మార్చి 6న రాఘవాపూర్, 7న ఓదల మరియు అడ్డగుంటపల్లి పట్టణ పీహెచ్‌సీ, 9న అల్లూరు పట్టణ పీహెచ్‌సీ మరియు పుట్నూర్, 10న జనగాం పట్టణ పీహెచ్‌సీ మరియు పట్టణ పీహెచ్‌సీ--5 (ఇన్‌క్లిన్), 11న రాగినేడు మరియు లక్ష్మీపూర్ పట్టణ పీహెచ్‌సీ, 12న పెద్దపల్లి పట్టణ పీహెచ్‌సీ మరియు రామగుండం, 13న రామగుండం పట్టణ పీహెచ్‌సీ మరియు శ్రీరాంపూర్, 14న అంతర్గాం, 16న బాసంతానగర్, 17న బేగంపేట్, 18న ఎలిగేడు, 20న గద్దలపల్లి, 23న గర్రెపల్లి, 24న జూలపల్లి, 25న కామాన్పూర్, 26న కొలనూర్, 28న కూనారం, 30న మేడారం, 31న ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

"ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్దే స్పెషలిస్ట్ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాం. మహిళలు, పిల్లలు, వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి." అని డీఎంహెచ్‌వో డా. ప్రమోద్ కుమార్ తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం
# సందర్భంగా మహిళా పోలీసులకు ఘన సన్మానం

- గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో మహిళా సిబ్బందితో వేడుకలు -- మహిళల సేవలు అభినందనీయం: ఏసీపీ ఎం.రమేష్






జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒకరోజు ముందుగానే శనివారం గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ఎం. రమేష్ పోలీస్ అధికారులతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ, మహిళల్లో సంకల్పశక్తి ఎక్కువగా ఉంటుందని, వారు ఏ రంగంలోనైనా గొప్ప విజయాలు సాధించగలరని అన్నారు. దేశంలోని అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో హక్కులు ఉన్నాయని తెలిపారు. మహిళా అధికారులు తమ పూర్తి శక్తి, సామర్థ్యాలతో విధులు నిర్వహిస్తూ తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పురుషుల కంటే మహిళల్లో నిబద్ధత ఎక్కువగా ఉంటుందని, పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా సేవలందిస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ విధులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్, రైటర్, పెట్రోలింగ్, బ్లూ కోట్స్, సైబర్ వారియర్స్, పాఠశాలలు మరియు కళాశాలల్లో షీ టీమ్స్ ద్వారా సైబర్ క్రైమ్‌లపై అవగాహన కార్యక్రమాలు, ముఖ్యమైన బందోబస్త్ బాధ్యతలను మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థంగా నిర్వహిస్తున్నారని అన్నారు. గృహహింస, వైవాహిక వివాదాల వంటి కేసుల్లో బాధిత మహిళలకు కౌన్సెలింగ్ అందిస్తూ మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. మహిళలు పలు రంగాల్లో సాధిస్తున్న విజయాలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్న ఏసీపీ, మహిళా అధికారులు ధైర్యంగా ఉండి తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. మహిళా పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం ఎస్సై సంధ్యారాణి, రామగిరి ఎస్సై దివ్య, గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై అనూష, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజలందరి బాధ్యత



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి నా7:

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని కుసుంబాయితండా సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలోని అంగన్వాడీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణతో పాటు పరిసరాలలో పేరుకపోయిన చెత్తను సర్పంచ్ ఆధ్వర్యంలో శనివారం తొలగించారు ఈ సందర్భంగా సర్పంచ్ స్వరూప రాజేందర్ మాట్లాడుతూ పిల్లలు చదువుకునే పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉండాల్సిన అవశ్యకత గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రం లో పరిశుభ్రత పాటించకపోయినా, పిల్లల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా చర్యలు తప్పవని సిబ్బంది గుర్తించుకొని బాధ్యతీయుతంగా ఉండాలని సూచించారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

- ఎల్లారెడ్డి ఆర్ డి ఓ: ఆర్ ప్రభాకర్




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 7/అక్షరంన్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చే స్తున్న అభివృద్ధిసంక్షేమకార్యక్రమాలు అర్హులైన ప్రతిలబ్ధిదారులకు చేరాలనే ఉద్దేశంతో పాటు ప్రజా సమస్యలపరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగ తి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని చేప ట్టిందని అధికారులు సమర్థవంతంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని ఎల్లారెడ్డి ఆర్డీవో ఆర్ ప్రభాకర్ అన్నారు శనివారం ఎ ల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ప్రజా పాలన ప్రగ తి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ వైస్ చై ర్ పర్సన్ మత్తమాల భాగ్యవతి మునిసిప ల్ కమిషనర్ మహేష్ కుమార్ తో కలిసి ఆ యన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఇందు లో భాగంగా నూతన మున్సిపల్ కౌన్సిలర్లు సిబ్బందితో కలిసిబస్టాండ్ ఆవరణలో పేరు కుపోయిన చెత్తచెదారాన్నితొలగించారు అనంతరం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మత్తమాల భాగ్యవతి మాట్లాడుతూ పట్ట ణ ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణకు మునిసి పల్ సిబ్బందికి సహకరించాలని తడి చెత్త పొడి చెత్తను వీధుల్లోవేయకుండా ఇంటి వ ద్దకు వచ్చే చెత్తబండ్లలోనే వేసి మున్సిపల్ సిబ్బందికిసహకరించాలనిసూచించారు ఈ కార్యక్రమంలోమున్సిపల్ కౌన్సిలర్లు అధికా రులుమునిసిపల్ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలకు ధ్రువపత్రాలు తప్పనిసరి

- రూరల్ ఎస్ ఐ బద్దె మల్లేష్



పెద్దపల్లి రూరల్ మార్చి 7 అక్షరం న్యూస్;

వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలనీ , వాహనాలకు ధ్రువపత్రాలు ఉండాలని పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ బద్దె మల్లేష్ అన్నారు. శనివారం పెద్దకాల్వాల వద్ద వాహనాల తనికి లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక తరలిస్తున్న వాహనాలు తనికి చేయగా సరైన ధ్రువపత్రాలు, వాహనాలు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం తో 12 ట్రాక్టర్ లను పోలీస్ స్టేషన్ తరలించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ వాహన దారులు డ్రైవింగ్ లైసెన్స్ లేనిది నడుప రాదని, 18 ఏళ్లు నిండి ఉండి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉంటేనే వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవన్నారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు..

## ఆపన్న హస్తం అందించిన కోదండరామ సేవకమిటి



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 7(అక్షరం న్యూస్ )

గంగారం మండలం లోని కోమట్లగూడెం (గ్రామంలో ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న ఇద్దరు వ్యాధి గ్రస్తులకు కోదండరామ సేవ కమిటీ ఆక్సిజన్ మిషన్ లను ఏర్పాటు చేసి ఆపన్న హస్తం అందించింది. శనివారం శ్రీ ధర్మశాస్త్ర దేవాలయ అధ్యక్షుడు మరియు కోదండరామ సేవ కమిటీ చైర్మెన్ సైప సురేష్ మరియు కోదండరామ వైద్య కమిటీ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి వారికి ఆక్సిజన్ మిషన్ లను అందజేశారు. మారుమూల ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేక రోగుల ఇబ్బందుల పడుతున్న తరుణంలో కోదండరామ కమిటీ సభ్యులు స్పందించి సోనుసూద్ ఫౌండేషన్ సహకారం తో వారికి అవసరమైన ఆక్సిజన్ మిషన్ లను అందించారు. బాధితులు సునారీ నర్సయ్య,గొగ్గె ల లక్ష్మయ్య గత కొన్ని నెలలుగా ఊపిరి తీసుకోవడం ఇబ్బందిగా ఉండగా వైద్యుల సూచన మేరకు ఆక్సిజన్ మిషన్ లు అవసరమవడం తో కమిటీ ని సంప్రదించారు. కోదండరామ సేవ కమిటీ చైర్మన్,వైద్య కమిటీ చైర్మన్ లు సోనుసూద్ ఫౌండేషన్ తో మాట్లాడి మిషన్లను ఏర్పాటు చేశారు. ఈ మేరకు కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు కోదండరామ సేవ కమిటీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని,వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్ కూడా గత 3సంవత్సరలుగా అందుబాటులో ఉంచామన అన్నారు. సందర్భంగా రియల్ హీరో సోను సూద్ కు మనమందరం ఎంతో రుణపడి ఉన్నామని,అడగ్గానే మిషన్ లు అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకరించిన నాయకులకు,యువకులకు ధన్యవాదాలు తెలుపుతూ ఏ సమస్య వచ్చిన మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

- పదిమంది జూదరుల అరెస్టు
- 3240 నగదు 8మొబైల్ ఫోన్లు 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- ఎల్లారెడ్డి ఎస్ఐ: బి .మహేష్ కుమార్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 7/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని కళ్యాణి గ్రామశివారులో గుట్టు చప్పుడు కాకుండా జూదం ఆడుతున్న జూద స్థావ రంపై పోలీసులు శనివారంమెరుపు దాడి నిర్వహించారు ఈదాడిలో 10 మందిని అ దుపులోకి తీసుకున్నట్లు ఎస్సై బొజ్జ మహే ష్ తెలిపారు వారి వద్ద నుండి 3240 నగ దు తో పాటు 8 మొబైల్ ఫోన్లు 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నా రు గ్రామ శివారులో జూదం ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అకస్మాత్తుగా దాడి చేసి వారిని అదుపులో కి తీసుకున్నట్టు తెలిపారుపట్టుబడిన వారి పై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీ సుకుంటామని అన్నారుఎవరైనా అక్రమ అ సాంఘిక కార్యక్రమాలకు జూదానికి పాల్ప డితే చట్టపరంగా వారిపై కఠిన చర్యలు తీ సుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్ర మంలో ఆయనతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ చిలకలయ్య గుడిలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ ప్రాంతంలోని చిలకలయ్య గుడిలో బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడాయి. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజయ చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసనాలతో మార్చి 5 నుంచి 7 వరకు ఆలయంలో లోకకళ్యాణార్థం వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల మధ్య ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో సుదర్శన హోమం, మహా పూర్ణాహుతి, అభిషేక స్నపనం, చక్రస్నానం, ద్వాదశ ఆరాధన, శ్రీ పుష్పయాగం, సప్తావరణం వంటి ప్రత్యేక పూజలు వైదిక పండితుల మంత్రోచ్ఛారణల మధ్య భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజల సందర్భంగా ఆలయం భక్తులతో





కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఉత్సవాల సమయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేయడంతో పాటు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, వైదిక పండితులు మరియు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో వెంకటాయపాలెం అభివృద్ధి

**• జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మార్చి, 7:

వెంకటయపాలెంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండలంలోని ఆశ్వరావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల వెంకటయపాలెంలో శనివారం జరిగిన కార్యక్రమానికి రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు అంగన్వాడీ కేంద్రానికి బీరువాతో పాటు 20 కుర్చీలను బహుకరించిన వార్డు సభ్యురాలు నూనెముంతల శారద సంతోష్ ఆయన అభినందించడంతో పాటు





ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనే ఉన్న వెంకటయపాలెంలో ప్రయాణీకుల సౌకర్యార్థం బస్ షెల్టర్. అంగన్వాడీ సొంత భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు రేషన్ బియ్యంను లబ్దిదారులు ఇక్కడే తీసుకునేటట్లు సత్వర చర్యలు తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పొన్నగంటి చైతన్య, ఉప సర్పంచ్ జవహర్, మాజీ సర్పంచ్ లు నామాల బుచ్చయ్య, సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి. గాదె మహేందర్ రెడ్డి కుమార్, అంగన్వాడీ టీచర్ఐలోని శారద, ఆంజనేయులు, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మార్చి 07:

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షిక పరీక్షలు రాయనున్న 62 మంది విద్యార్థులకు హెల్పింగ్ హ్యాండ్స్ 4 పూర్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష కిట్లను అందజేశారు. పరీక్ష కిట్లను అందజేసిన సంస్థ ప్రతినిధులకు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్, ఉపాధ్యాయులు బాల్నే నాగభూషణం, రాములు, సురేందర్, రవిందర్, లక్ష్మి, జయంతి, రేణుక. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 07:

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ముందు శ నివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల వేతనాలను జీపీల ద్వారానే చెల్లించాలని నిర్ణయిస్తూ మార్చి 2న జారీ చేసిన జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ మే రకు ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులుకు జీపీ కార్మికులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగోని రాజేష్, నల్ల రాజయ్య. బుస్సారి సత్యనారయణ. రాపోలు రాజ్కుమార్, ఎండి. హజ్మత్, కొయ్యడ బిక్షపతి, పరుశరాములు, ప్రభాకర్, భాస్కర్, కుమారస్వామి. లక్ష్మి. శాగ రేణుక, తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో వేదపండితులకి నూతన పంచాంగం బహుకరణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: శుక్రవారం రాత్రి ఎన్ టి పి సి, పి టి ఎస్ లోని శివాలయంలో నూతన తెలుగు పంచాంగంని ప్రత్యేక పూజల అనంతరం ఆవిష్కరణ చేసారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర పి ఆర్ ఓ కే తిరుపతి ఆధ్వర్యంలో శ్రీ హరి హర దేవాలయం చైర్మన్ గౌరవ విశ్వనాథ్ మరియు బ్రహ్మ శ్రీ రాంపల్లి వామన శర్మ చేతుల మీదుగా శ్రీ పరాభవ సంవత్సర నూతన తెలుగు పంచాంగం ని ఆవిష్కరణ చేసి వేదపండితులకు,(అర్చకులకు) పంపిణి చేసారు. పంచాంగం దాత జనగామ తిరుపతిని వేదంపండితులు ఆశీర్వచనం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి మాత దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీమాన్ పాపిట్ల రాజనరేంద్ర శర్మ గారు, వెంకటేశ్వరాలయం ప్రధాన అర్చకులు శ్రీమాన్ శ్రీ వాణమామలై రామాచార్యులు హనుమాన్ దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ సురేష్ శర్మ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## దుర్గయ్య పల్లి పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభం




జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్. టి. పి. సి. అన్నపూర్ణ కాలనీ. దుర్గయ్యపల్లి ప్రాథమికోన్నత పాఠశాల లో " ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ". 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో బాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక 32 డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి తోట మమత కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడుతూ మన పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు తెలిపారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డస్ట్‌బిన్‌లో వేయాలనీ, ఎక్కువగా చెట్లు నాటితే మన పరిసరాలు పచ్చగా మరియు ఆరోగ్యంగా ఉంటాయని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలనిక్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో మనమందరం పాల్గొని మన భూమిని రక్షిద్దాం అని తెలిపారు. అనంతరం వార్డు ఆఫీసర్ మనీషా విద్యార్థులచే క్లీన్ అండ్ గ్రీన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో, తోట కుమార్ , వార్డు అసిస్టెంట్ శ్రావణ్, పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం జగదీశ్వర్, బేబీ రాణి, సాదిక్ పాషా, పద్మ, ప్రశాంతి, సరస్వతి , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీర్లపల్లి--లక్ష్మీపురం సమస్యలపై ఆర్జీ--2 జీఎంను కలిసిన ప్రజాప్రతినిధులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు ఆర్జీ--2 జీఎం వెంకటయ్యను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొక్కిరాల శ్రీనివాసరావు, 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ కలిసి వీర్లపల్లి--లక్ష్మీపురం ప్రాంతాలకు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వీర్లపల్లిలో రా వాటర్ పైపులు దెబ్బతినడంతో నీరు వృథా అవుతోందని తెలిపారు. వెంటనే పైపులను పునరుద్ధరించి నల్లాలు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు సరైన విధంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సింగరేణి ప్రాంతం నుంచి వచ్చే దుమ్మును అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై జీఎం వెంకటయ్య సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొక్కిరాల శ్రీనివాసరావు, కందుల సతీష్, అర్జున్ రావు, దెబ్బడ మల్లేష్, రమేష్ రెడ్డి, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ రకాల వంటకాలను తయారు చేసిన విద్యార్థులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 07:

గ్రీన్ కార్ప్స్ డే వేడుకల సందర్భంగా మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు శనివారం మిల్లెట్ ఫుడ్ ఫెస్ట్ (వేడుకలను) ఘనంగా నిర్వహించారు. వేడుకలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మిల్లెట్లతో వివిధ రకాల వంటకాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి సునీత, ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ గడ్డం జయశ్రీ, ఉపాధ్యాయులు వసంత మాధురి, సౌజన్యప్రియ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## వీర్లపల్లి పాఠశాల అంగన్వాడి కేంద్రంలో విద్యా సామగ్రి పంపిణీ




జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 7 ఏడు పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ ఆదేశాల మేరకు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి సూచనలతో ఈరోజు సంస్థ సామాజిక బాధ్యత నిధుల సహకారంతో 21వ కొక్కిరాల శ్రీనివాసరావు డివిజన్‌లో కార్యక్రమం నిర్వహించారు.

డివిజన్ ఇంచార్జ్ మరియు కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ ఆధ్వర్యంలో వీర్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ సామాజిక బాధ్యత నిధుల ద్వారా వీర్లపల్లి పాఠశాల విద్యార్థులకు 30 పాఠశాల బ్యాగులు, 100 నోటు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ మానవ వనరుల విభాగం సీనియర్ అధికారి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మొక్కలు అందించి పాఠశాల ప్రాంగణంలో నాటాలని కోరారు. అలాగే పాఠశాల భవనం పాతదై ప్రమాదకర స్థితిలో ఉన్నందున కొత్త భవనం నిర్మాణానికి సంస్థ సామాజిక బాధ్యత నిధుల ద్వారా సహకరించాలని సంస్థ అధికారులను అభ్యర్థించారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, స్థానిక నాయకులు కందుల సతీష్, అర్జున్ రావు, వేణుగోపాలరావు, కొత్తపల్లి రాజు, అక్బర్, పెనుగొండ చంద్రయ్య, సదానంద చారి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రామగుండం నగరపాలక సంస్థలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మహిళా సాధికారత తమ ప్రభుత్వ లక్ష్యమని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి గారు అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, ఇందిరా మహిళా శక్తి ద్వారా స్వశక్తి మహిళలకు తక్కువ వడ్డీకే రుణాలు, ఉపాధి అవకాశాలు తమ ప్రభుత్వం కల్పిస్తున్నదని అన్నారు . స్వశక్తి మహిళలతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు , సోలార్ ప్లాంట్లు , ఆర్ టి సి అద్దె బస్సులు , పెట్రోల్





బంకులు ఏర్పాటు చేయించడానికి ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ గారి ఆధ్వర్యంలో ప్రయత్నం చేయడం జరుగుతున్నదని అన్నారు. అమృత్ మిత్ర పథకం ద్వారా మహిళలకు ఆర్థిక సహకారం అందిశీ చడానికి మున్సిపల్ కాంట్రాక్ట్ పనులు కూడా అప్పగించడం జరుగుతున్నదని అన్నారు. మెప్మా ద్వారా సభ్యులకు ఇచ్చిన ఋణంతో ఏదైనా వ్యాపారం ఆరంభించడానికి మహిళా పొదుపు సంఘాలకు సహకారం అందిస్తామని అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా ఎన్నికైన వార్డు సభ్యురాళ్ళు డివిజన్ లో అభివృద్ధి పనులకు సంబందించి కూడా తామే వ ు ు ం ద ు ం డా ల ని అన్నారు. అన్ని సమావేశాల్లోనూ వారే పాల్గొనాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక ఉద్దేశ్యాన్ని నెరవేర్చడానికి చెత్త ఎవరూ బయట పడ వేయకుండా మునిసిపల్ వాహనాలకు అందించాలని ఇంటింటా అవగాహన కల్పించాలని కోరారు. కాగా ఈ సంధర్భంగా మహిళా ఉద్యోగులకు, ఆర్ పి లకు వివిధ క్రీడాశీశాల్లో పోటీలు నిర్వహించారు . గెలిచిన వారికి మేయర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులకు మహిళా కార్పొరేటర్లకు , ఆర్ పి లకు మేమెంటో తో పాటు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమం లో మహిళా కార్పొరేటర్లు భాగ్య లక్ష్మీ , రమాదేవి , మౌనిక , నగర పాలక సంస్థ ఎస్. ఇ . గురువీర , ఇ . ఇ. పి వి రామన్ , ఎ .ఇ . తేజస్విని , టెక్నికల్ ఆఫీసర్ సౌమ్య , మెప్మా టి. ఎం .సి మౌనిక కమ్యూనిటి ఆర్గనైజర్లు ఊర్మిళ , శ్వేత , ప్రియదర్శిని, ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.



## ఎలుకలపల్లి గేట్లో అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహారం పంపిణీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

21వ డివిజన్ పరిధిలోని ఎల్కలపల్లి పెల్లిగేట్ జీపీ, లక్ష్మీపురం ప్రాంతాల అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ ఆధ్వర్యంలో జరిగింది. చిన్నారులకు బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ ఆహారం అందించారు. కార్పొరేటర్ స్వయంగా పిల్లలకు బాలామృతం తినిపించారు. మూడు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. బాలింతలు కూడా క్రమం తప్పకుండా కేంద్రానికి వచ్చి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ విజయ, టీచర్లు పద్మ, పుష్పలత, ఆశా కార్యకర్త అనంతలక్ష్మి, స్వరూప పాల్గొన్నారు. పిల్లల తల్లిదండ్రులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## సృష్టికి మూలం స్త్రీ -- మహిళలను గౌరవించాలి

- ... ఏసిపి గజ్జి కృష్ణ
- ..ఏసీపీ కార్యాలయంలో మహిళా పోలీసులకు ఘన సన్మానం
- ...మహిళా దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 7 (అక్షరం న్యూస్):

సృష్టికి మూలం స్త్రీ అని, ఒక తల్లిగా, సోదరిగా, భార్యగా అనేక పాత్రల్లో కుటుంబానికి అండగా నిలుస్తూ సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, సమాజంలో వారికి తగిన గౌరవం కల్పించాలని ఆయన అన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పెద్దపల్లి ఏసీపీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులతో కలిసి ఏసీపీ కేక్ కట్ చేయించి వేడుకలను



ప్రారంభించారు.

అనంతరం పోలీస్ శాఖలో సేవలందిస్తున్న మహిళా సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. మహిళలు తమ కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తిస్తూ సమాజంలో భద్రతను కాపాడడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని ఏసీపీ గజ్జి కృష్ణ ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్‌తో పాటు మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది.



## ఇంటర్నేషనల్ మాస్టర్ ఛాంపియన్షిప్ పోటీల్లో హేమంత్రోలో రజతం సాధించిన మనోహర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఈనెల 5 నుండి. 8 వరకు థాయిలాండ్ దేశం రాజ బూరిలో జరుగుతున్న ఇంటర్నేషనల్ థాయిలాండ్ మాస్టర్స్ ఛాంపియన్షిప్ 20 26 పోటీలకు పెద్దపల్లి జిల్లాకు చెందిన తూము మనోహర్ పాల్గొన్నారు ఆరవ తేదీన జరిగిన హైమర్ త్రో పోటీలలో అంతర్జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో విజేతగా గెలుపొందాడు, తూమ్ మనోహర్ అంతర్జాతీయ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొని మూడవ స్థానంలో విజేతగా గెలుపొందడం పట్ల మాస్టర్ అథ్లెటిక్స్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు ఎం రామనారాయణ తోపాటు పలువురు క్రీడాకారులు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు




## వికసిత భారత్ యూత్ పార్లమెంటుకు ఎంపికైన పీజీ విద్యార్థులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చేడు పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనికి చెందిన ఎంబీఏ విద్యార్థులు ఆసరి శ్రీ వర్షిత మరియ అలుగువెల్లి ఉభయ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగే వికసితభారత్ యూత్ పార్లమెంట్ 2026 కి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇనుగాల మనోహర్ తెలిపారు ఈనెల ఆరవ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖనిలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో 50 సంవత్సరాల అత్యవసర పరిస్థితి భారతదేశ ప్రజాస్వామ్యానికి పాఠాలు అనే అంశంపై జరిగిన వకృత్వ పోటీలో పాల్గొని జిల్లా స్థాయి నుండి తెలంగాణ రాష్ట్ర స్థాయి వకృత్వ పోటీలకు ఎంపిక చేయబడ్డారు ఈ ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మనోహర్ అధ్యాపక బృందం డాక్టర్ రవి డాక్టర్ అంబికా డాక్టర్ రఘుపతి రమేష్ శ్రీ డాక్టర్ సుధా అనిల్ కుమార్ రవీందర్ శ్యాం ప్రసాద్ జ్యోతి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ యాట ప్రసాద్ మరియు విద్యార్థులు అభినందించారు



## రామగుండం ఎరువుల కర్మాగారం టౌన్షిప్ భద్రతా సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు బకాయి -- తీవ్ర ఆవేదన



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ప్రాంతంలోని ఆర్ ఎఫ్ సి ఎల్ టౌన్షి ప్ లో పనిచేస్తున్న భద్రతా సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత మూడు నెలలుగా (డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి) జీతాలు అందకపోవడంతో వారి జీవనం కష్టాల్లో పడిందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నాలుగో నెల కూడా ప్రారంభమైనప్పటికీ జీతాల చెల్లింపుపై స్పష్టత లేకపోవడం వారికి మరింత ఆందోళన కలిగిస్తోంది. జీతాలు రాకపోవడంతో కుటుంబాన్ని పోషించడం కష్టంగా మారిందని, నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడం, పిల్లల విద్య ఖర్చులు, గది అద్దెలు వంటి అవసరాలు తీర్చడం భారంగా మారిందని భద్రతా సిబ్బంది తెలిపారు. ఈ సమస్యపై ఆర్ఎఫ్సెల్ యాజమాన్యానికి పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా స్పందన రాలేదని వారు పేర్కొన్నారు. సమస్య పరిష్కారం కోసం పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు సిబ్బంది తెలిపారు. అయితే అక్కడ కూడా వివిధ కారణాలు చెబుతూ సమస్యను వాయిదా వేస్తున్నారని వారు ఆరోపించారు. తమ ఆర్థిక ఇబ్బందులను ఎవరూ పట్టించుకోవడం లేదని భద్రతా సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తమకు బకాయి జీతాలు చెల్లించి సమస్యను పరిష్కరించాలని ఆర్ఎఫ్సెల్ టౌన్షిప్ భద్రతా సిబ్బంది యాజమాన్యాన్ని కోరుతున్నారు. ఎన్టిపిసి పోలీసులు కేసు నమోదు చేసే తమకు న్యాయం చేయాలని బాణాల రాజారాం భాష శేఖర్ కార్తీక్ నారాయణ అలీ తదితరులు కోరారు.

## దొడ్డే రాజయ్యకు ఘన నివాళి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 7 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలో దొడ్డే రాజయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమతా ఫౌండేషన్ సభ్యులు హాజరై ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ డా. మార్షల్ దుర్గం నగేష్ సూచనల మేరకు ఫౌండేషన్ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు జుమ్మిడి అశోక్, చీమల ఆనంద్, జుమ్మిడి శాంతి కుమార్, కుటుంబ సభ్యులు దొడ్డే శ్రీనివాస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



శంకరపట్నం/కరీంనగర్/ మార్చి 7/అక్షరం న్యూస్:-

శంకరపట్నం మండలం చింతగుట్ట గ్రామానికి చెందిన సర్పంచ్ కర్క సరళ-చంద్రశేఖర్ రెడ్డి దంపతుల కుమారుడి రిసెప్షన్ వేడుక శనివారం తిమ్మాపూర్ మండలం అలుగునూర్ లక్ష్మీనరసింహ గార్డెన్లో అంగరంగ వైభవంగా జరిగింది. నూతన వధూవరులను ఆశీర్వదించడానికి మానకొండూర్ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు.ఈ రిసెప్షన్ వేడుకలో శంకరపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీపీ సభ్యులు,మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి గౌడ్,కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి, కీసర సంపత్, దుర్గం తిరుపతి,అనంతరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన రెండో విడత వార్డ్ మెంబర్ల శిక్షణ



శంకరపట్నం/కరీంనగర్/మార్చి 7/అక్షరం న్యూస్:-

గత ఐదు రోజులుగా శంకరపట్నం మండలం కాచాపూర్ రైతు వేదికలో కొనసాగుతున్న గ్రామపంచాయతీ వార్డు సభ్యుల రెండవ విడత శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది.ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి,పారదర్శక పరిపాలన,పంచాయతీరాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్రపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెలిపారు.గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం.నిధుల వినియోగం,ప్రజా సమస్యల పరిష్కారం,పారిశుద్ధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించినట్లు పేర్కొన్నారు.ప్రజలతో సమన్వయం పెంపొందించుకొని పారదర్శకంగా పనిచేయాలని వార్డు సభ్యులకు సూచించారు.అనంతరం వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ సురేఖ,ఎంపీవో ప్రభాకర్,గ్రామ సర్పంచ్ ఊకంటి మాధవి-మధుకర్,ట్రైనర్స్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ పిలుస్తోంది..

- **ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.**
- **ఈ నెల 10 వరకు ఆన్‌లైన్‌లో ప్రక్రియ.**
- **ఏప్రిల్‌లో 16న ప్రవేశ పరీక్ష.**



శంకరపట్నం/కరీంనగర్/మార్చి 7/అక్షరం న్యూస్:-

శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో పూర్తి ప్రవేశాలు,ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్ల భర్తీకి విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.ఈ నెల 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఆరో తరగతిలో చేరే విద్యార్థులకు ఏప్రిల్ 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.ఓసీ విద్యార్థులు రూ.200,వికలాంగులు,బీసీ,ఎస్సీ,ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125 ఫీజుగా చెల్లించాలి.ఇందుకు సంబంధించి దరఖాస్తులు వెబ్‌సైట్ (ఞఞఞ.వశ్రీఖఅస్త్రుఖఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఆదర్శ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో ఆరో తరగతి,పై తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఈ నెల 10వ తేదీ గడువుగా నిర్ణయించింది.ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి.ఉత్తమమైన బోధనతోపాటు మధ్యాహ్న భోజనం,ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేయడం జరుగుతుంది.యేటా మంచి ఫలితాలు వస్తున్నాయి.ఈ అవకాశాన్ని ఆసక్తి గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కే ప్రభాకర్ తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- జామియా మస్జిద్ యువత ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ పార్టీ.
- ఇఫ్తార్ పార్టీలో హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్ 07 / అక్షరం న్యూస్:

రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జామియా మస్జిద్ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఇఫ్తార్



పార్టీ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందనీ సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేనీ సాంబశివరావు ఉద్బోధించారు. శనివారం కొత్తగూడెం పట్టణ రైల్వే స్టేషన్ ఎదురు జామియా



మస్జిద్ నందు జామియా మస్జిద్ యువత ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించిన ఇఫ్తార్ పార్టీ లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంబశివరావు మరియు సీపీఐ పార్టీ భద్రాద్ర కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్. కే. సాబీర్ పాషా పాల్గొన్నారు. ముఖ్య ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే కూనంనేనీ సాంబశివరావు మాట్లాడుతూ జామియా



మస్జిద్ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఇఫ్తార్ పార్టీలో వివిధ మతాలకు చెందిన ప్రముఖులు, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొని ఉపవాస విరమణ కార్యక్రమంలో భాగమయ్యారనీ, ఇతర మతాల వారూ కలిసి ఇఫ్తార్‌లో పాల్గొని స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించారనీ, సమాజంలో ఐక్యత, సహోదర భావం పెంపొందించడంలో ఇలాంటి ఇఫ్తార్ సమావేశాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని , ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ ఉపవాసం లో ఉన్న ప్రతి ఒక్కరి కోరికలు నెరవేరాలని, జకాత్ దానం చేసి నిరుపేదలను అందుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమస్త ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మస్జిద్ యూత్



సభ్యులు అస్మద్, అక్షరం దిన పత్రిక చైర్మన్ యాకుబ్ పాషా,(మన్నాన్) , ఎం.డి.ఫహీం , అజామ్ మునిర్, అక్తర్, ఫిరోజ్, హఫీజ్ జలీల్, ఆఫ్రోజ్, నధిమ్, దావూద్, సో హైల్, అక్రమ్, రియాజ్, లక్కీ, సలీం, సాజిద్, ఫుర్ఖాన్, అష్రీఫ్, యాకుబ్ పాషా, కార్పొరేటర్లు దుర్గా, విజయ్, సిపిఐ జిల్లా నాయకుడు నేరేళ్ళ రమేష్, మూడవ పట్టణ ఏరియా కార్యదర్శి మాచర్ల శ్రీను, 3టౌన్ సీఐ ఇంద్ర సేనా రెడ్డి, నయీం ఖురేషీ తదితరులు పాల్గొన్నారు



# మాటల్లోనే కాంగ్రెస్ పాలన..!

- వాగ్దానాలే తప్ప పనులు లేవు..?
- గౌరవెల్లి ప్రాజెక్టు నీరు ఎందుకు ఇవ్వడం లేదు?
- పక్షపాతం మానుకుని అభివృద్ధి చేయాలి
- మంత్రి పనితీరుపై మాజీ ఎమ్మెల్యే ప్రశ్నలు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన సతీష్ కుమార్



కరీంనగర్/ చిగురుమామిడి /మార్చ్ 07 (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో తప్ప చేతల్లో పనులు లేవని హుస్నాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. శనివారం చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. పక్షపాత వైఖరి మానుకుని చిత్తశుద్ధితో గౌరవెల్లి ప్రాజెక్టు నుంచి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. అభివృద్ధి పనులకు తాము పూర్తి స్థాయిలో సహకరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల సంక్షేమం కోసం కృషి చేశామని చెప్పారు. చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు తోటపల్లి రిజర్వాయర్ ద్వారా సుమారు 23 వేల ఎకరాలకు సాగునీరు అందించామని పేర్కొన్నారు. గోదావరి జలాలను చూసి సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి కూడా సంతోషం వ్యక్తం చేసిన విషయం గుర్తుచేశారు. పార్టీలకతీతంగా ప్రజల చేత ఎన్నికైన సర్పంచులకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారికి మాత్రమే నిధులు ఇవ్వడం సరికాదని ప్రశ్నించారు. నిధులు ఇవ్వని సర్పంచులు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాలేదా? అని నిలదీశారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులే ఎక్కువగా గెలిచారని తెలిపారు.పాత బిల్లులు చెల్లించకుండా అభివృద్ధి పనులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు చెందిన వారికే పనులు ఇవ్వడం విడ్డూరమన్నారు. గతంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఇలాంటి విధంగా వ్యవహరించలేదని చెప్పారు. బాధ్యతను విస్మరిస్తే ధర్నాలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో చెరువులు, కుంటలు నింపి రైతులకు సాగునీరు అందించామని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించామని పేర్కొన్నారు. కెనాళ్ల ద్వారా పంటలకు సాగునీరు అందించడంతో రైతులకు లాభం చేకూరిందన్నారు. మొంథా తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతుల సమస్యలను మంత్రి మరిచిపోయారని ఎద్దేవా చేశారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వంలో 24 గంటల విద్యుత్ సరఫరా ఉండేదని, ప్రస్తుతం కరెంట్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.హుస్నాబాద్ వంటి మెట్ట ప్రాంతాల్లో రైతులకు సరిపడా యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. యూరియా కోసం రైతులు చెప్పులు లైన్లో పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి అయినప్పటికీ కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి పనులను అడ్డుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. మంత్రిగా ఉండి గౌరవెల్లి ప్రాజెక్టు నీటిని ఎందుకు పంపిణీ చేయడం లేదని నిలదీశారు. పెండింగ్‌లో ఉన్న కుల సంఘాల భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని, ప్రజా పాలన పేరుతో చేపట్టిన కార్యక్రమాలను వివక్ష లేకుండా అమలు చేయాలని కోరారు. పబ్లిక్ రిలేషన్ స్టంట్లు మానుకుని ప్రజలకు సేవ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సతీష్ కుమార్ హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ,సింగిల్ విండో మాజీ చైర్మన్ జంగా రమణారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య,మాజీ అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, సర్పంచ్లు ఆకవరం భవాని, సన్నీల కవిత, సాంబారి భారతమ్మ, ఒంటెల కిషన్ రెడ్డి, బోయిని రమేష్,మాజీ సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, సన్నీల వెంకటేశం, జక్కుల రవి, కానుగంటి భూమిరెడ్డి, నాయకులు కర్వేద మహేందర్ రెడ్డి, పెసరి రాజేశం,మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, బీసీ సెల్ అధ్యక్షులు అనుమాన సత్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరం శివప్రసాద్, కత్తుల రమేష్, యాల జనార్దన్ రెడ్డి, బుర్ర తిరుపతి, ఉప సర్పంచ్ కాశ బోయిన విజయలక్ష్మి, రాజు, మహంకాళి కొమురయ్య, శ్యామకూర సంపత్ రెడ్డి,వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609